జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

కృష్ణ | గురువారం 30 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజ రా.3.06 వరకు తదుపరి వణజ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

# ప్రపంచ స్థాయి మౌలిక వసతులు

- రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీకి తైవాన్ కంపెనీల ఆసక్తి
- సీఎం చంద్రబాబుతో భేటీ
- డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్‌క్యూ, ఇతర సంస్థల ప్రతినిధులతో సీఎం చర్చలు
- రాష్ట్రంలోని మౌలిక వసతులు, లాజిస్టిక్స్ గురించి వివరించిన సీఎం
- సత్వర అనుమతులు, పూర్తి ప్రోత్సాహం అందిస్తామన్న చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీకి తైవాన్ కంపెనీలు ఆసక్తి చూపాయి. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు సహా అధునాత తయారీ, సాంకేతిక రంగాల్లో ఏపీతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునే దిశగా తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యింది. ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్లు, ఐటీ, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు విధానపరమైన స్థిరత్వం, వేగంగా అనుమతులు జారీ చేయటంతో పాటు పూర్తి స్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తైవాన్ కంపెనీలు, పరిశ్రమలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్?లతో వివిధ అంశాలపై చర్చలు జరిపింది. తైవాన్?కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, - మిగతా3లో



### యాంటీ పేపర్ లీక్ బిల్లుకు

## లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా



## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## రైతులకు అండగా ఉంటున్నాం

తప్పుడు స్టేట్‌మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు

జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు



### ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదలకు

# పగడ్బందీ ప్రణాళిక




3,168 ఉద్యోగాలకు సెప్టెంబర్‌లో, 5,369 ఉద్యోగాలకు అక్టోబర్‌లో నోటిఫికేషన్

జాబ్ క్యాలెండర్ -2026పై మంత్రుల బృందంతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉన్నత స్థాయి సమీక్ష

**అమరావతి**

నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల పకడ్బందీగా ఉండాలని మంత్రి లోకేశ్? అధికారులను ఆదేశించారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్-2026పై మంత్రుల బృందంతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1కు సంబంధించి గతంలో సూచించిన పోస్టుల సంఖ్యను పెంచాలని అధికారుల్ని ఆదేశించారు. జాబ్ కేలండర్-2026 ప్రకారమే 4 దశల్లో మొత్తం 10 వేల 60 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి దశ కింద వివిధ వర్సిటీల్లో 15 వందల 23 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ప్రక్రియ ముగిసింది. - మిగతా3లో



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

### స్థానిక సంస్థల ఎన్నికలపై

# బీజేపీ స్ట్రాటజీ

నాలుగు జోన్లలో సీనియర్లకు బాధ్యతలు

స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ

ప్రతి జోన్‌కు సీనియర్ నాయకులకు బాధ్యతలు




**అమరావతి**

రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేసింది. పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల నిర్వహణ, సమన్వయం, వ్యూహరచన కోసం రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర, గోదావరి, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను నాలుగు జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌కు సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల నిర్వహణ, సంస్థాగత సమన్వయం, క్షేత్రస్థాయి కార్యాచరణ, అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణులతో నిరంతర సమన్వయం వంటి అంశాలను కమిటీ పర్యవేక్షించనుంది. ప్రత్యేక కమిటీలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి - మిగతా3లో

# ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో గాజుల ఖాదర్ భాషా

**ప్రజల నుండి దీవెనలు అందుకుంటున్న చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రాంప్రసాద్ రెడ్డి**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**





**రాయచోటి జూలై 29 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి ఆదేశాలతో మంత్రివర్యులు మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తమ్ముడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారి సూచనల మేరకు కొత్తపేట రామాపురం నందు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా అనంతరం గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు రాష్ట్ర అభివృద్ధి అలాగే రాయచోటి నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రివర్యులు శ్రీమండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పై ప్రతి గడపలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన మాటలు తప్పి ప్రజలకు మోసం చేశారని గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వల్ల డబ్బులు మిగులు పెట్టుకొని ఆ డబ్బులు మాకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు ఇంతవరకు గతంలో ఉన్న ప్రభుత్వం మహిళల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు అనునిత్యం చంద్రబాబు నాయుడు ఒక్కరే మహిళల అభివృద్ధి గురించి మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని ఆలోచిస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మల్లికార్జున యూనిట్ ఇంచార్జ్ చంద్ర రావుఫా రఫీ హైదర్ బలరాం మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# జీవో నెం. 396ను వెంటనే రద్దు చేయాలి

**-- దస్తావేజుల సేవల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి**

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి జూలై 29 ప్రజా జ్యోతి** ప్రజలకు పారదర్శకంగా, చట్టబద్ధంగా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా అందాల్సిన దస్తావేజుల నమోదు సేవలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 396ను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.

**బుధవారం దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ కార్యక్రమానికి కృష్ణప్ప, సాంబశివ సంఘీభావం తెలిపారు**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరణ చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. దస్తావేజుల నమోదు వంటి కీలక ప్రభుత్వ బాధ్యతలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, సేవల పారదర్శకత, జవాబుదారీతనం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ శాఖలను ఆధునీకరించి మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో వాటిని బలహీనపరిచే విధానాలను అమలు చేయడం తగదన్నారు. ప్రభుత్వ సేవలు ప్రభుత్వ అధికారుల ద్వారానే నిర్వహించబడాలని ప్రజల హక్కులను కార్పొరేట్ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రైవేటీకరణ విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడంతో పాటు, ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, సాధారణ ప్రజలు అధిక ఛార్జీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సేవలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, జీవో నెం. 396ను వెంటనే ఉపసంహరించుకుని దస్తావేజుల సేవలను పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనే కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రజా సేవలు ప్రజల కోసమే ఉండాలి ప్రైవేటు లాభాల కోసం కాదు" అని తోపు కృష్ణప్ప, సాంబశివ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల పాల్గొన్నారు

# గన్నవరంలో వ్యాస పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహణ

**త్రిదండి చిన్న జీయర్ స్వామి 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**ఎటపాక, జూలై 29 (ప్రజాజ్యోతి)** పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలోని శ్రీ కార్తికేయ శివాలయంలో బుధవారం వ్యాస పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పరమ పూజ్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వికాస తరంగిణి ప్రచార సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరామ హృదయ కళశాన్ని ప్రత్యేకంగా ప్రతిష్ఠించి భక్తులు అత్యంత భక్తి, శ్రద్ధలతో స్పృశించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన సత్సంగంలో గురుభక్తి, వ్యాస మహర్షి మహిమ, సనాతన ధర్మ పరిరక్షణ, భగవద్భక్తి, సేవా తత్వం, కుటుంబ విలువలు, మానవతా దృక్పథం వంటి అంశాలపై ఆధ్యాత్మిక సందేశాలు అందించారు భక్తులు భజనలు, నామసంకీర్తనలతో కార్యక్రమాన్ని భక్తి పారవశ్యంలో కొనసాగించారు. ఈ కార్యక్రమానికి కోలాటం గురువు శీలం పుల్లారెడ్డి నాయకత్వం వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు,



గురుభక్తి, సనాతన ధర్మ విలువలపై ఆధ్యాత్మిక సందేశాలు ఆలకిస్తున్న భక్తులు

భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు, ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు స్వామివారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేశ ప్రజల సుఖశాంతులు, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. కార్యక్రమం ఆద్యంతం భక్తిమయ వాతావరణంలో విజయవంతంగా సాగింది.



దీపహారతులు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు



వ్యాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# ప్రజలే నా కుటుంబం..అభివృద్ధే నా లక్ష్యం







## మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 29 (ప్రజాజ్యోతి)** బద్వేల్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు పూసలవాడలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం--2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని తెలుగుదేశం పార్టీ మొబైల్ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా 15వ వార్డుకు చెందిన స్థానిక ప్రజలు మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి కార్యాలయానికి వచ్చి తమ రహదారి సమస్యను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి రహదారి పనులకు ఆమోదం పొందించారు. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక నాయకులు, మహిళలతో కలిసి రహదారి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అదేవిధంగా 15వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. వారి విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు మరియు ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తల అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-



విద్యార్థులపై జరిగిన పోలీసు దాడికి సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయటంతోపాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని ప్రధాని మోదీని కోరారు. దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన రాహుల్‌గాంధీ, సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు జరిపిన వారంతా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే పనిచేస్తారని రాహుల్ ఆరోపించారు. అయితే, దెబ్బలు తిన్న ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం జరిగేలా కచ్చితంగా చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులపై జరిగిన దాడులకు సంబంధించి తమ దగ్గర ఫోటోలు, వీడియోలన్నింటినీ సేకరించామన్నారు. మరోవైపు, లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయితే బీజేపీ, ఆర్?ఎస్?ఎస్ లేదా మరెవరికీ తాను ఎప్పటికీ క్షమాపణలు చెప్పబోనని రాహుల్ తేల్చిచెప్పారు. సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

"జులై 25న కొన్ని ప్రశ్నలు సంధిస్తూ హోంమంత్రి అమిత్‌షాకు నేను లేఖ రాశా. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకపోతే ఎవరు ఆ పని చేశారని అడిగా. విద్యార్థులపై దాడికి అమిత్‌షా బాధ్యులని నేను చెప్పా. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. అయితే, ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే దిల్లీ వీధుల్లో విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ గన్ తగిలి ఒక యువకుడి కన్ను కోల్పోవాల్సి వచ్చింది. పెల్లెట్ గన్ తగిలి గాయమైనట్లు ఎయిమ్స్ మెడికల్ సర్టిఫికెట్ చూశా. అత్యంత దారుణంగా ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు."

**'ఫేషియల్ రికగ్నిషన్, బజరంగ్ దళ్ దాడులకు పాల్పడుతున్నారు'**

మరోవైపు, శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని రాహుల్? పేర్కొన్నారు. హోం మంత్రి, ఆయన భావజాలం కలిగిన వారు తెరవెనుక ఉండి ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. "వారు 'ఫేషియల్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) సాంకేతికతను వాడుతున్నారు, విద్యార్థులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా బజరంగ్ దళ్‌ను వారిపై ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నాను. ఈ విషయంపై అందరి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నా. ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోందన్న విషయం ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకూ తెలియాలని నేను కోరుకుంటున్నా. వీరు మన పిల్లలు, మన భవిష్యత్తు. వారిపై దాడి చేయడం, బెదిరించడం, కొట్టడం లేదా కనీసం వారిని తాకడం కూడా ప్రభుత్వానికి తగదు. విద్యార్థులు ఎలాంటి నేరమూ చేయలేదు. ఒకవేళ వారు ఏదైనా నేరం చేసి ఉంటే, వారు నేరం చేశారని, వారికి శిక్ష పడాలని చెప్పే మొదటి వ్యక్తిని నేనే అయ్యేవాడిని. కానీ ఈ యువతీయువకులు ఏ తప్పూ చేయలేదు" అని రాహుల్? గాంధీ పేర్కన్నారు.

**'నా మైక్‌ను మాత్రమే ఆపగలరు'**

అంతకుముందు కూడా, పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో తాను మాట్లాడకుండా బీజేపీ అడ్డుకుందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ప్రసంగంలో దిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను ప్రస్తావించినట్లు చెప్పారు. అందుకు హోంమంత్రి అమిత్ షానే బాధ్యుడని పేర్కొన్నట్లు రాహుల్ చెప్పారు. అధికార పక్ష సభ్యులు తన మైక్‌ను మాత్రమే ఆపగలరు కానీ విద్యార్థుల ప్రతిధ్వనిని ఆపలేరంటూ ఎక్స్ పోస్టులో రాహుల్ పేర్కొన్నారు.

## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!**

**నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్**

**హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?**

ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి ఆస్పత్రికి చేరడం ఆలస్యమై ప్రాణాలు పోయే పరిస్థితులకు త్వరలోనే చెక్ పడబోతోంది. నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్ సిద్ధమవుతోంది. హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చుతో, హెలిప్యాడ్‌తో పనిలేకుండా నేరుగా ఇళ్ల పైకప్పుల పైనే ఈ 'గాలి మోటారు' ల్యాండ్ కాగలదు. 2028 నాటికి రానున్న ఈ విద్యుత్ విహంగం కథేంటో ఇప్పుడు చూద్దాం. చెన్నై వంటి మహానగరాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు కూడా గమ్యస్థానాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారంగా గాల్లో ప్రయాణించే విద్యుత్ ఎయిర్ అంబులెన్స్‌ను చెన్నై ఐఐటీ ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న 'ది ఇ ప్లేన్ కంపెనీ' స్టార్టప్ నిపుణులు రూపకల్పన చేశారు. ఐఐటీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సత్యా చక్రవర్తి నేతృత్వంలో రూపొందుతున్న ఈ విద్యుత్ విమానానికి సంబంధించి, ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అనుమతులు లభించాయి.

**ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు**

భారత్‌లోని పలు నగరాల్లో ఇప్పటికే ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు ఉన్నాయి. అయితే అవన్నీ హెలికాప్టర్లు లేదా చిన్న సైజు విమానాలు. కానీ ది ఇ-ప్లేన్ కంపెనీ తయారు చేస్తోంది విద్యుత్ విహంగం కావడం గమనార్హం. హెలికాప్టర్‌ను అంబులెన్స్‌గా వాడితే లక్షల్లో ఖర్చు అవుతుంది. ఇది విద్యుత్‌తో నడవడం వల్ల ఛార్జీలు, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. హెలిప్యాడ్, ఎయిర్‌స్ట్రిప్‌తో పనిలేదు. ఉన్న చోటు నుంచే నిలువుగా పైకి లేవడం, కిందకు దిగడం దీని ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల దూరం వెళ్లే ఈ విహంగంలో 750 కిలోల లిథియం-అయోడిన్ బ్యాటరీ ఉంటుంది. పైలట్‌తో పాటు రోగి, నర్స్ వెళ్లేలా డిజైన్ చేశారు. అలాగే ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా ఎయిర్ టాక్సీని సిద్ధం చేస్తున్నారు. భవనాల పైకప్పులపై కేవలం 5వేల చదరపు అడుగుల స్థలం ఉంటే ఇవి సులభంగా ల్యాండ్ కాగలవు. ప్రస్తుతం ఐఐటీ తయ్యూర్ క్యాంపస్‌లో ప్రయోగ పరీక్షలు జరుపుకొంటున్న ఈ గాలి మోటరు, అన్ని అనుమతులు పూర్తయి 2028 నాటికి అందుబాటులోకి రానుంది. "ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ నమూనాను రూపొందిస్తున్నాం. దాని భాగాలను సమీకరిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ అథారిటీ నియంత్రణ నిబంధనలను మేరకు ఇందులో ఎగిరే ఎత్తు, శిక్షణ, భద్రతా విధానాలు, ల్యాండింగ్ ప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పాటిస్తున్నాం. ఈ ఎయిర్ టాక్సీని రిమోట్‌గా ఆపరేట్ చేస్తారు. అయితే, ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ, ఎయిర్ అంబులెన్స్ రెండింటినీ అభివృద్ధి చేస్తున్నాం. అయితే, తొలుత ఎయిర్ అంబులెన్స్‌ను అభివృద్ధి చేస్తాం. దీనిలో ఒక పైలట్, రోగి, శిక్షణ పొందిన నర్సుతో సహా ముగ్గురిని తీసుకువెళ్లేలా రూపొందిస్తాం. ఇక, ఎయిర్? టాక్సీ విషయానికొస్తే, అందులో ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా రూపొందిస్తున్నాం. ఒక సంవత్సరంలోగా, ఎయిర్ అంబులెన్స్, ఎయిర్ టాక్సీ డిజైన్‌ను పూర్తి చేసి, దానిని భారత పౌర విమానయాన సంస్థ (సివిల్ ఏవియేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) ద్వారా పరీక్ష కోసం పంపుతాం. వారు ఆమోదం తెలిపిన తర్వాత, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం"

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్**

అయితే, ఈ-ప్లేన్ డిజైన్ కోసం 2023లోనే ధ్రువీకరణ పత్రాలను పొందామని, ఈ-ప్లేన్ టాక్సీ ఆపరేటర్లకు అందించే శిక్షణ, విమానాల పైలట్లకు అందించే శిక్షణ మాదిరిగానే ఉంటుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. అయితే, ఈ టాక్సీల మరో ప్రత్యేకత ఏమిటంటే, రన్‌వే లేని ప్రదేశం నుంచి కూడా నేరుగా టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా ఈ-ప్లేన్ టాక్సీ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# గురు పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సాయి బాబాకు మొక్కులు చెల్లించిన భక్తులు.........




**కంబదూరు జులై 29:(ప్రజాజ్యోతి) న్యూస్** కంబదూరు మండల కేంద్రం శివసాయి నగర్ శ్రీ కమల మల్లేశ్వర దేవాలయం కు వెళ్ళు దారిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సాయిబాబా దేవాలయంలోభక్తులకు తెల్లవారి ఉదయశీ 5:30 నిమిషాలకు కాకడ హారతి ని ఇవ్వడం జరిగింది, ఈరోజు పంచదశ పురస్కార గురు పౌర్ణమి 15వ మహోత్సవంను శ్రీమతి ఎం విజయలక్ష్మి మరియు ఆమె కుటుంబ సభ్యులు తమ్ముడు వారి ఆధ్వర్యంలో భక్తాదులు ఎల్లరు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సాయిబాబా దేవునికి నైవేద్యం సమర్పించి, దేవాలయంలో భక్తులకు కాకడ హారతి ఇచ్చి భక్తులకు,ఆశీస్సులను అందించారు,అలాగే తీర్థప్రసాదాలను పంచి ఇవ్వడం జరిగినది,, మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో సాయిబాబాను పల్లకిలో ఊరేగింపుగా తీసుకొని కంబదూరు పురవీధుల్లో భక్తులందరూ గురు విష్ణు గురు బ్రహ్మం గురువే నమః శ్రీ శ్రీ సద్గురు బంబం బాబా అంటూ షిరిడి సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ కార్యక్రమం జరిగినది,అలాగే సాయంత్రం దేవునికి ధూప దీప హారతులును ఇచ్చి,భక్తులు కు అన్న ప్రసాద వితరణ చేస్తూ తమకు తోచిన విధంగా వస్తూ ధన ధాన్య రూపేనా సహాయ కార్యక్రమాలను శ్రీ సాయిబాబా వారికి అందించారు శ్రీశ్రీశ్రీ సద్గురు సాయి బాబా శుభ గురు పౌర్ణమి సందర్భంగా పండుగను భక్తులకు కొంగు బంగారమైనంత సంతోషంతో పండుగను జరుపుకోవడం జరిగినది....అలాగే ప్రతి దేవాలయం లో గురు పౌర్ణమి పండుగను భక్తులు ఎంతో భక్తుల జరుపుకున్నారు.....

## 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎల్లారెడ్డి, హుజూర్‌నగర్, నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల, బోథ్ నియోజకవర్గాల్లో 100% డిజిటలైజేషన్ పూర్తయిందని చెప్పారు.

**పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగం మందగించినట్టు సీఈవో పేర్కొన్నారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జీహెచ్ఎంసీ పరిధిలోని అర్బన్ ప్రాంతాలతోపాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం పట్టణ ప్రాంతాల్లో డీఈవోలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట గడువులోగా ప్రక్రియను ముగించాలని స్పష్టంచేశారు. ఎన్యుమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేసేటప్పుడు పేర్లలో తప్పులు దొర్లకుండా బీఎల్వోలు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటర్లలో మరణించిన, ఇల్లు మారిన, అందుబాటులో లేనివారి(ఏఎస్డీ) జాబితా సిద్ధంచేసేటప్పుడు అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు టీఎస్ఎల్పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐ), 14 రిజర్వ్ ఎస్సై (ఏఆర్), 12 రిజర్వ్ ఎస్సై, 3 రిజర్వ్ ఎస్సై, 23 అసిస్టెంట్ ఎస్సై (ఫ్రీడీ), 24 పోలీస్ కానిస్టేబుల్, 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ (ఆర్ఎం) పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ & సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్ (మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

**అభ్యర్థులకు కీలక సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్ఎల్పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ ద్వారాటీఎస్ఎల్పీఆర్బీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

## పలు జిల్లాల్లో భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేస్తున్నారు.

**ప్రాణహితకు పోటెత్తిన వరద**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వాగులు, వంకలు పొంగుతున్నాయి. మహారాష్ట్ర నుంచి ప్రాణహితకు వరద పోటెత్తుతోంది. కడెం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్టు 6వేల క్యూసెక్కుల నీరు చేరడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సింగరేణికి శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గోడ కూలడంతో నిద్రిస్తున్న ఆత్రం మాంతయ్య, ఆయన భార్య లక్ష్మి?మ, కొడుకులు అజయ్, అనిల్‌కు గాయాలయ్యాయి. వీరు చెన్నూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చామ న్పల్లి గూడెనికి చెందిన మర్సుకోల పారుబాయి తన భర్త మధుకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్ తీసుకోవడానికి ఎర్వచింతల్‌లోని పంచాయతీ కార్యాలయానికి అతడితో కలిసి వాగు దాటి వెళ్లింది. పింఛన్ తీసుకున్న అనంతరం నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం కోసమని మధు గ్రామంలోకి వెళ్లాడు. ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో అక్కడే ఆగిపోయాడు. భర్త గూడెనికి వెళ్లిపోయాడని భావించిన పారుబాయి ఒంటరిగా వాగు దాటేందుకు ప్రయత్నించింది. మధ్యలోకి వ చ్చిన తర్వాత ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో నీటిలో కొట్టుకుపోయి గల్లంతైంది. వర్షం తగ్గిన తర్వాత గూడెనికి చేరుకున్న మధు తన భార్య కనిపించకపోవడంతో గ్రామస్తులతో కలిసి బల్లివాగులో గాలింపు చేపట్టారు. కొంతసేపటి తర్వాత పారుబాయి(47) మృతదేహం లభ్యమైంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖరకాలనీలోగల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నీరు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులలోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో వస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ భారీ వర్షం కురి సింది. జగిత్యాల జిల్లాలో వాగులువంకలు పొంగిపొర్లాయి. జిల్లాకేంద్రం శివారులోని వెంకటాద్రినగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి.

# డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

: గంధం మోహన్ బాబు



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి జూలై 29:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని బుధవారం చింతకొమ్మదిన్నె మండలం ఇప్పపెంట గ్రామపంచాయతీ పరిధిలోని బడేదులపల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 218, 219 బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి గంధం మోహన్ బాబు, యూనిట్ ఇన్‌చార్జి రెడ్డి భాషా, బూత్ ఇన్‌చార్జులు భద్ర, షఫీ, ఐటీడీపీ మండల ఛాంపియన్ దర్బార్ భాష పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర వేయాలి

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి



**రామాపురం జూలై 29 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం హరిజనవాడలో 50వ బూత్ నందు మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమంపై కూటమి ప్రభుత్వం లో భాగంగా పోలింగ్ బూత్ నెంబర్ 50 లో కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి విజయాలను వివరించి వీటిని ప్రజలకు వివరించారు అలాగే గ్రామంలో నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, టిడిపి నాయకులు పులగలమారి వెంకట సుబ్బయ్య,మల్లెపం చిన్నప్ప, పెద్దవీటి బాలకృష్ణ, కిషోర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయచోటి జూలై 29 ప్రజా జ్యోతి** స్థానిక చిత్తూర్ రోడ్డు డిగ్రీ కాలేజ్ నుండి 14 కంపెనీల నిరుద్యోగులకు క్యాంపస్ సెలక్షన్స్ జరుగుతున్న సందర్భంగా ప్రతినిధులకు మరియు పిల్లలకు లయన్ మిక్కిలిన ప్రసాద్ నాయుడు ఆర్థిక సౌజన్యంతో భోజన వసతి కల్పించడం జరిగిందని అధ్యక్షులు లయన్ రామాంజనేయరెడ్డి తెలియజేశారు అనంతరం దాత లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు మంచి చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి కుటుంబాన్ని ఆర్థికంగా ఇబ్బంది లేకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పిల్లల పైన ఆధారపడి ఉందని అలాంటి పరిస్థితుల్లో ఈరోజు 14 కంపెనీలు సెలక్షన్ రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు జాబ్ మేళాకు వచ్చిన 274 మంది పిల్లలలో 134 మంది పిల్లలు ఉద్యోగ అవకాశాలు రావడం చాలా సంతోషమని అలాగే వచ్చిన వారికి అందరికీ భోజనం వసతి కల్పించిన లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు అధ్యక్షులులయన్ పివిఎస్ హరినాథ్ రెడ్డి లయన్స్ సభ్యులు ఎస్ మహమ్మద్ ఇంతాద్ వి హరిచంద్ర వి మురళి రెడ్డి నాయక్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# స్కూల్ కి ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను తొలగించాలి.

- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అరవింద్



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 29** మండలంలోని కొత్తబసాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను వేరొక చోటికి మళ్లించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లె అరవింద్, మండల ఉపాధ్యక్షులు సంగటి దేవకుమార్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొత్త బసాపురం గ్రామంలో స్కూల్ పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వలన ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో తెలియదని చాలా కిందగా ఉండడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు గ్రామంలోని పలు పెద్దలు అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికీ కరెంట్ అధికారులు స్పందించకపోవడం దారుణం అని వారు న్నారు. విద్యార్థులు నిరంతరం తిరుగుతూ ఉంటారని ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరొక చోటికి మళ్లించాలని వారు కోరారు. మండలంలో పాఠశాలకు దగ్గరలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ లను అతి కిందగా ఉన్నటువంటి కరెంటు తీగల మరమత్తుల పనులు నిర్వహించాలని వారు కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలుపుకొని కరెంట్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయ భాస్కర్, తిప్పన రాజా, ఓబులేసు పాల్గొన్నారు.

# సాంకేతిక పోలీసింగ్‌తో నేర నియంత్రణ మరింత సమర్థవంతం

-- గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు జూలై 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అర్ధ వార్షిక క్రైమ్ రివ్యూ సమావేశంలో గత ఆరు నెలల నేరాల పరిస్థితి, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు, చిన్నారుల భద్రత, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి తక్షణ న్యాయం అందించాలని, డయల్-112 అత్యవసర కాల్స్‌కు నిర్దేశిత సమయంలో స్పందించాలని ఆదేశించారు. ప్రతి కేసుకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలను ఈ-సాక్ష్య (ఎ-ఘ్యాంస్సఖ్య) యాప్‌లో నమోదు చేయడం ద్వారా దర్యాప్తు నాణ్యతను పెంచాలని సూచించారు.ఆస్తి సంబంధిత కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, గ్రామ సందర్శనలు నిరంతరం చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. హైవే పెట్రోలింగ్, రోడ్డు భద్రత, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల దర్యాప్తు, గంజాయి కేసుల పురోగతి, కోర్టు కేసుల పర్యవేక్షణ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం, హెల్మెట్ వినియోగం, హెల్త్ ఇన్సూరెన్స్‌పై కూడా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.సమావేశం అనంతరం గత ఆరు నెలల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన క్రైమ్ ఎస్పీ (ఎన్ఓ) సుప్రజ, సౌత్ డీఎస్పీ జి. పూర్ణచంద్రరావు, మహిళా పీఎస్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్, కోర్టు, స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని ఎస్పీ ప్రశంసించి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, వివిధ విభాగాల డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ప్రత్యేక విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చంగుడి గ్రామంలోరెండేళ్ల పాలన పై డోర్ టు డోర్ కార్యక్రమం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు చంగుడి గ్రామపంచాయతీ బూత్ నెంబర్ 71 మరియు దశరథపురం గ్రామంలో బూత్ నెంబర్ 74 లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ పథకాలు,అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు రాబోయే రోజులలో సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించడం జరిగింది.వివరిస్తూ మై టిడిపి యాప్ లో ఆ ఇంటి సభ్యులను కరపత్రంతో ఫోటో అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రోకళ్ళ శివాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతినిధి కోరాడ కాంతా రావు,రాము జెన్న, మాజీ సర్పంచ్ దొక్కర పురుషోత్తం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి మహోత్సవం

శ్రీ దత్త సాయి దేవాలయంలో భక్తుల సందడి




**ఎమ్మిగనూరు, జూలై 29 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ గురుదత్త సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమవగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గురుదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా కుంకుమార్చన, బిల్వపత్ర పూజ, మహాభిషేకం, అర్చనలు, హారతులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో, పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించబడింది. భజనలు, సాయి నామస్మరణతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు తమ గురువులకు నమస్కరించి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# పిఠాపురంలో 'జగనన్న 2.0 సూపర్ యాప్' ఆవిష్కరణ







## కూటమి కుట్రలకు చెక్ పెడతామన్న వంగా గీతా విశ్వనాథ్

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి):** పిఠాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బుధవారం ముఖ్యమైన రాజకీయ కార్యక్రమానికి వేదికైంది. పిఠాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో 'జగనన్న 2.0 సూపర్ యాప్'ను పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ యాప్ పార్టీ శ్రేణులకు కొత్త దిశానిర్దేశం చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష కూటమి అరాచకాలకు, కుట్రలకు గట్టి సమాధానం ఇస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**కార్యకర్తలకు కొండంత భరోసా**

యాప్ ఆవిష్కరణ అనంతరం వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ.. వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'జగనన్న 2.0 సూపర్ యాప్' క్షేత్రస్థాయి కార్యకర్తలకు కొండంత భరోసా నిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను, రాజకీయ వేధింపులను తిప్పికొట్టడానికి ఈ డిజిటల్ వేదిక ఒక ఆయుధంగా పనిచేస్తుందని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ అండగా ఉండేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు.

యాప్ ప్రత్యేకతలను వివరిస్తూ.. గ్రామ స్థాయిలోని సాధారణ కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి అగ్ర నాయకత్వం వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా దీనిని రూపొందించినట్లు ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను, ప్రజా సమస్యలను, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తక్షణమే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సూపర్ యాప్ ఒక వారధిలా నిలుస్తుందని వివరించారు.

**యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని వంగా గీత విశ్వనాథ్ పిలుపు**


నియోజకవర్గంలోని వైస్సార్సీపీ సోషల్ మీడియా సాయుధులు, అనుబంధ సంఘాల నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తక్షణమే తమ మొబైల్ ఫోన్లలో ఈ 'జగనన్న 2.0 సూపర్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకోవాలని వంగా గీత పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వ అరాచకాలకు చెక్ పెట్టేందుకు, వైస్సార్సీపీ గళాన్ని బలంగా వినిపించేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజవర్గం, నుంచి గొల్లప్రోలు నుంచి ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలను పూడ్చి రోడ్డుపైకి విస్తరించిన వ్యాపార సముదాయాలు

- కూనవరం ప్రధాన రహదారి చెరువుగా మారినా చోద్యం చూస్తున్న అధికారులు!
- దోమలు దుర్వాసనతో ప్రజలకు ఆరోగ్యము ఉప్పు...
- లక్షల్లో నిధుల ఖర్చు... క్షేత్రస్థాయిలో మాత్రం డ్రైనేజీలే మాయం!
- కబ్జాదారులకు అండగా అధికారులు?.. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం!
- వర్షపు నీటితో నరకయాతన... పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం కూనవరం!
- డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలతో నీటి పారుదల పూర్తిగా దెబ్బ
- చిన్న వర్షానికే ప్రధాన రహదారి జలమయం
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు
- కబ్జాల తొలగింపే శాశ్వత పరిష్కారమంటున్న స్థానికులు





**కూనవరం, జూలై 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీలను ఆక్రమించి పూడ్చివేసిన వ్యాపార సముదాయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు వెళ్లే మార్గాలను పూర్తిగా మూసివేయడంతో చిన్నపాటి జల్లుకే ప్రధాన రహదారి వాగును తలపిస్తోంది. ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలు వెలిసినా, పంచాయతీ అధికారులు గానీ, సంబంధిత శాఖలు గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ రికార్డుల్లో పారిశుద్ధ్యం, డ్రైనేజీ అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు చూపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో డ్రైనేజీలు పూర్తిగా కనుమరుగవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల సొమ్ము ఎక్కడ ఖర్చయిందో చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పోలవరం నిర్వాసిత ప్రాంతమైన కూనవరంలో ప్రజలు కనీస మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతిసారి వర్షం వస్తే నరకయాతన అనుభవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలపై ఉన్న కబ్జాలను వెంటనే తొలగించి, నీటి పారుదల వ్యవస్థను పునరుద్ధరించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# దళిత వాడల సమస్యలను పరిష్కరించాలి

**: కెవిపిఎస్ జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు**



**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** దళితవాడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక శంఖారావం యాత్రలో భాగంగా బుధవారం కెవిపిఎస్ గుంతకల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో కసాపురం, దోసలోడికి గ్రామంలోని పర్యటించి, దళిత స్మశాన వాటికకు రక్షణ కల్పించా లని అలాగే, దోసలడికి గ్రామ దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ సచివాలయాల అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమునకు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.ఎల్ స్వామిదాస్ మాదిగ పాల్గొని మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా బి.శ్రీనివాసు లు, కెవిపిఎస్ మండల నాయకులు మారుతి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.ఎల్ స్వామి దాస్ మాట్లాడుతూ కసాపురం గ్రామంలో దళితులకు కేటాయించిన స్మశానవాటికలో ప్రైవేట్ వ్యక్తులు గుంతలు తవ్వి మట్టిని విక్రయిస్తున్నారు. బోరు వేశారు కానీ ఇంతవర కు మోటారు, బిగించి స్పాట్ డెలివరీట్యాంకు ఏర్పాటు చేయలేదు, స్మశాన వాటిక కు కాంపౌండ్ వాల్ నిర్మించి బోరుకు స్పాట్ డెలివర్ ట్యాంక్ ఏర్పాటు చేయాల ని, అలాగే స్మశాన వాటికలో ఎర్రమ్మట్టి దొంగలను పట్టు కొని కఠినంగా శిక్షించాలి అని. సచివాలయం ముందు ధర్నా చేసి సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సెక్రటరీ వెంటనే స్పందించి కసాపురం గ్రామం లోనీ దళిత స్మశాన వాటిక ను సందర్శించి పరిశీలన చేయడం జరిగింది. పై అధికారులతో మాట్లాడి మా పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరంఅలాగే దోసలడికి గ్రామంలోనీ దళితులకు ప్రత్యేక శ్మశానం లేదు వంకలో పూడ్చుతు న్నారు దళితులు చనిపోతే కనీసం గౌరవంగా పూడ్చడం కూడా నేటికీ దళితులకు స్మశాన వాటిక ఈ ప్రభుత్వా లు కేటాయించలేదంటే దళితులు పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థ మవుతుంది ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది వర్షం వస్తే పూడ్చిన వారి శవాలు బయటపడుతు న్నాయి ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రజాప్రతిని ధులు స్పందించి దోసలడికి గ్రామంలో దళితులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గుంతకల్లు మండల నాయకులు కసాపురం రమేష్, సురేంద్ర బాబు, సి రాము, మస్తాన్, కసాపురం గ్రామాల ప్రజలు జక్కన్న రామాంజనేయులు, రాజు, మోహన్, అనిల్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటనాయనపల్లెఆటో డ్రైవర్ నిజాయితీనీ మెచ్చుకున్న డోన్,టౌన్ సీఐ



**డోన్ (ప్రజా జ్యోతి) జూలై 29,** కర్నూలు కు చెందిన పి. రాధ డోను పట్టణంలోని పాతపేట ఉపాధ్యాయురాలు గా, ప్రస్తుతంజెడ్పీ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. డోన్ పట్టణంలో ఆటోలో ప్రయాణించిన అనంతరం తన హ్యాండ్ బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. బ్యాగ్‌ను గుర్తించిన వెంకట నాయునిపల్లె ఆటో డ్రైవర్ ఎం. మధు, నిజాయితీతో బుధవారం డోన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.పోలీసులు బ్యాగ్‌ను చెక్ చేసి,టీచర్,పి.రాధది అని గుర్తించి, పోలీస్ స్టేషనకు పిలిపించిఆమెకు బ్యాగును అప్పగించారు.ఈ సందర్భంగా డోన్ టౌన్ సీఐ ఇంతాజ్ భాష మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఎం. మధు నిజాయితీని అభినందించి నారు. సమాజంలో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు,ప్రతి ఆటో డ్రైవర్ విలువైన వస్తువులు లభించినప్పుడు సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించి బాధితులకు అందేలాసహకరించాలని కోరారు.

# డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబును మర్యాదపూర్వకంగా కలిసిన గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దివిజ సంపతి , కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గతం లో కడప జిల్లాలో మండల అభివృద్ధి అధికారిణి గా సమర్థవంతంగా విధులు నిర్వహించి, పదోన్నతిపై పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మున్సిపాలిటీ కమిషనర్ గా ఆమె నియమితులైన సంగతి తెలిసిందే. ఈ భేటీ సందర్భంగా కమిషనర్ దివిజ సంపతి తుమ్మల రామస్వామి బాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గొల్లప్రోలు మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన పౌర సేవల అందజేతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ పారదర్శకమైన పరిపాలన అందించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకు నేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో గొల్లప్రోలు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన: గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 11వ వార్డు సచివాలయం సమీపంలో రూ.10 లక్షల విలువైన 15వ ఆర్థిక సంఘం రూ:30 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గుంతకల్లు మండల టిడిపి ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి బుధవారం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో మొత్తం రూ.30 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అలాగే ఇప్పటివరకు గుంతకల్లు పట్టణంలో సుమారు రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నా రు. కేవలం రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలోనే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రత్యేక చొరవతో 11వ వార్డు అభివృద్ధికి రూ.70 లక్షలు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపా రు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గుంతకల్లు అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు ఆనంద్, కెసి. హరి, తలారి మస్తానప్ప మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గుంతకల్ మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు జూలై 28 (ప్రజా జ్యోతి):** పట్టణ అభివృద్ధిలో భాగంగా బుధవారం పట్టణంలోని 6వ వార్డులో రూ.10 లక్షలు, 5వ వార్డులో రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గుంతకల్లు మండల టిడిపి ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ మరియు 6వ వార్డులు ఎక్కువగా విస్తరించి ఉన్న ఎక్స్‌టెన్షన్ ప్రాంతాలు కావడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. "శుభోదయం" కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యల ను గుర్తించి, ఒక్కో సమస్య ను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గుంతకల్లు నియోజకవర్గం లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగలే దని ఆయన విమర్శించారు. అయితే కేవలం రెండేళ్ల కాలంలోనే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధానంగా పాత గుంతకల్లు బైపాస్ ప్రధాన రహదారికి సంబంధించి కొలతల ప్రక్రియ జరుగుతోం దని, గుత్తి ప్రాంతం నుంచి బళ్లారి హైవే వరకు మధ్య లోని తిమ్మాపురం, పాతకొత్త చెరువు, రాజాపురం గ్రామాలతో పాటు పాత గుంతకల్లు ప్రాంతానికి కూడా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. 2029లో కూడా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడేలా ఆశీర్వదించి, తమకు సహకారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, లక్ష్మీనారాయణ, భాస్కర్, నందీశ్వర్, సురేంద్ర, గుజిరి మహమ్మద్ ఖాజా, శేఖర్, పులికొండ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా చినశంకర్లపూడి సాయిబాబా ఆలయంలో అన్నసంతర్పణ



**కాకినాడ జిల్లా జూలై 29( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం చినశంకర్ల పూడి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చినశంకర్లపూడి గ్రామ కాపురస్తులు బుర్రా చక్రవర్తి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియాల శ్రీను పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పలువురు పేర్కొన్నారు.

# హోళగుందలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**సాయిబాబా మందిరంలో భక్తుల ప్రత్యేక పూజలు**



**హోళగుంద, జూలై 29, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రమైన హోళగుందలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు మందిర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఆలయ నిర్మాణం జరిగి 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈసారి 16వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని కూడా అంతే ఘనంగా నిర్వహించారు.

**ఆధ్యాత్మిక శోభతో పులకించిన ఆలయం**

వేడుకలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం 5 గంటలకు 'కాకడ హారతి'తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం బాబావారికి సుప్రభాతం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తుల చేత ఉచిత సామూహిక 'సాయి సత్యవ్రతాలు' చేయించారు. అనంతరం అక్షయ సాయి స్తోత్ర పఠనం, నిత్య ప్రార్థనలతో పాటు బాబావారికి కన్నులపండువగా చందనోత్సవం జరిపారు. మధ్యాహ్న హారతి అనంతరం సాయంత్రం ప్రత్యేక పూజలు సాగాయి. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు బాబావారికి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తాదులకు సాయిబాబా ట్రస్ట్ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ ట్రస్ట్ సభ్యులు, స్థానిక భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా హోళగుంద మండల పరిధిలోని గజ్జహల్లి,సులువాయి గ్రామాల్లో గురుపౌర్ణమి పండగ వాతావరణం సంతరించుకుంది. ఆయా గ్రామాల్లోని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టిడ్కో లబ్ధిదారులకు శుభవార్త.. గతంలో చెల్లించిన నగదు వాటా వాపస్!

**బద్వేలు మున్సిపల్ కార్యాలయంలో రశీదులు సమర్పించాలని కమిషనర్ విజ్ఞప్తి.**

**నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ కానున్న సొమ్ము.**

**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ జులై 29 (ప్రజాజ్యోతి)** బద్వేలు పురపాలక సంఘం పరిధిలో టిడ్కో ఇళ్ల కోసం గతంలో లబ్ధిదారుల వాటా కింద నగదు చెల్లించిన వారికి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2017, 2018 సంవత్సరాల్లో డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)ల రూపంలో సొమ్ము చెల్లించిన లబ్ధిదారులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు (ఉత్తర్వుల సంఖ్య: 11027/12/2025/జిసెక్, తేదీ: 30.03.2026) జారీ చేసింది. బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 250 మంది లబ్ధిదారులు గతంలో ఈ నగదును చెల్లించి ఉన్నారని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం, గతంలో చెల్లించిన డిమాండ్ డ్రాఫ్ట్ నకలు (జెరాక్స్), మరియు మున్సిపాలిటీ వారు ఇచ్చిన రశీదులను వెంటబెట్టుకుని రావాలని సూచించారు. కార్యాలయ పనివేళల్లో బద్వేలు పురపాలక సంఘంలోని 'పట్టణ ప్రణాళికా విభాగం' (టౌన్ ప్లానింగ్ సెక్షన్) నందు ఈ పత్రాలను సమర్పించాల్సిందిగా కోరారు. వివరాలు సమర్పించిన లబ్ధిదారుల సొమ్మును నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకే జమ చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

# ఉపాధి కూలీలకు పని కల్పించాలి

**- ఎంపీడీఓ జవహర్ బాబు**



**దువ్వూరు,జులై 29( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎంపీడీఓ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులతో బుధవారం ఎంపీడీవో జవహర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లేనినో ప్రభావం తో వర్షాలు పడనందున కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీ రేటు ?307/- నుండి ?312/- రూపాయలు పెంచడం జరిగినదని తెలిపారు. ముఖ్యంగా పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారు లను గుర్తించి అంచనాలు తయారు చేసి పరిపాలన మంజూరు చేయించాలని తెలపడం జరిగింది. అదేవిదంగా ప్రస్తుతం వర్షాలు పడనందున ఫార్మపాండ్స్,సాంకేన్ పిట్స్ ,ట్రెంచెస్ మరియు మ్యాజిక్ డ్రైన్స్ గురించి అలాంటి పనులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ,ఈసి ఇందిరా ప్రియాంక మరియు టెక్నీకల్ అసిస్టెంట్ లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.


# ఎల్‌నినో ప్రభావం: రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు- డా. కే రాఘువేంద్ర చౌదరి



ఎమ్మిగనూరు,జూలై 29(ప్రజా జ్యోతి ):ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే బెట్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నేల తేమ సంరక్షణ, రక్షక తడులు, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వ్యవసాయ నిపుణులు డా. కే రాఘువేంద్ర చౌదరి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుతం సాగులో ఉన్న పత్తి, కంది, వేరుశనగ, ఆముదం, సజ్జ, కొర్ర, వరి, ఉద్యాన పంటలకు అవసరమైన పోషకాలు, నీటి యాజమాన్యం, చీడపీడల నియంత్రణ చర్యలను పాటించాలని తెలిపారు. వర్షాలు ఆలస్యమైతే నేల రకాన్ని బట్టి జొన్న, సజ్జ, కొర్ర, పెసర, అలసంద, ఉలవలు, కంది, ఆముదం వంటి తక్కువ కాలపరిమితి, బెట్టను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు మల్చింగ్, అంతరకృషి, కలుపు నివారణ, నేల తేమ సంరక్షణతో పాటు పంటలను నిరంతరం పర్యవేక్షించాలని వ్యవసాయ శాఖ సూచించింది. ఈ కార్యక్రమం లో రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్టుల భద్రతే మాకు ముఖ్యం!..

**టూరిజం యూనియన్!..**




**వి.ఆర్.పురం,జులై29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**టూరిస్టుల భద్రత దృష్టిలో పెట్టుకుని, స్వచ్ఛందంగా పాపికొం డల టూరిజం బోట్లను నిలిపి వేసినట్లు,పోచవరం, బోటు పాయింట్ యాజమాన్యం,చెప్పినట్లు, బోట్ ఓనర్స్ మాదిరెడ్డి సత్తిబాబు, వాళ్ళ రంగారెడ్డి, సూచించారు. మంగళ వారం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళవారం, సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పోచవరం"టూ"పాపికొండల బోట్ టూరిజంను మేము స్వచ్ఛందంగా నిలుపుదల చేశామన్నారు. వర్షలు తగ్గుముఖంపట్టే వరకు నిలుపుదల చేయడం జరుగుతుందని పాపికొండలబోట్ ఆపరేటర్స్ యూనియన్, ప్రకటించిందన్నారు. తుఫాన్లు వచ్చిన వర్షాలు విపరీతంగా పెరిగినప్పుడు కూడా బోట్లను నిలుపుదల చేశామని చెప్పారు. ఇక్కడ బోట్లలో సేఫ్టీ సెక్యూరిటీ విధిగా పాటించటం వలన ఇప్పటివరకు పోచవరం"టూ"పాపికొండలు టూరిజంలో ఎటువంటి సంఘటనలు జరగలేదని,దీనికి బోట్ యజమానుల నిబంధనలు పాటిస్తూఇక్కడ బోట్ యాజమాన్యం ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలను తీసుకోవడమేనని, వారు వివరించారు. ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడం జరుగుతుందని, పాపి కొండల టూరిజం యాజమాన్యం, సొంత ప్రయోజనం కన్నా "టూరిస్టుల" భద్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాధికారుల ఆదేశాలను పాటిస్తూ "టూరిస్టుల" భద్రత, నియమ నిబంధనలకు, అనుగుణంగా సేవలు అందించేందుకు, సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బోట్ ఓనర్స్ పెందుర్తి సుదర్శన్ రావు,చవ్వాకుల ప్రకాష్ రావు, తదితరులు ఉన్నారు.

# పంద్రాజూపల్లిలో ఉచిత వైద్య శిబిరం జ్వరాల నివారణకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు




**కూనవరం, జూలై 29: ప్రజా జ్యోతి** కుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పంద్రాజూపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వే నిర్వహించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. అదేవిధంగా గ్రామంలో దోమల నివారణ కోసం యాంటీ లార్వల్ మందును పిచికారీ చేశారు. వర్షాకాలంలో ప్రజలు నీటిని తప్పనిసరిగా మరిగించి తాగాలని, దోమతెరలు ఉపయోగించాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని కుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర ప్రజలకు సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని సేవలు అందించారు.

# బిజెపిలో చేరిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ గాజులపల్లె శివారెడ్డి

**కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకటసుబ్బారెడ్డి.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 29 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి ముందడుగు పడింది. బోవిల్లవారి పల్లె గ్రామానికి చెందిన ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ గాజులపల్లె శివారెడ్డి బుధవారం తన 50 మంది అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి పవన్ కుమార్ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకట సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, గాజులపల్లె శివారెడ్డికి మరియు వారి అనుచరులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వంగల శశిభూషణ్ రెడ్డి, వుట్టి శ్రీనివాసులు, అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, కె.వి. రమణయ్య, బొమ్మన సుబ్బరాయుడు, బొమ్మన విజయ్, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వెంకటసుబ్బయ్య రాయల్, బిజి వేముల భాస్కర్ రెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**-- భక్తులకు ఆహ్వానం**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** గురు పౌర్ణమి సందర్భంగా మైలవరం మండలంలోని శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈరోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, దాతల కుటుంబ సభ్యులు భక్తులందరికీ అన్నప్రసాదాలను స్వీకరించాలని ఆహ్వానం పలికారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దివంగత నక్క చిన్న చెంద్రాయుడు సతీమణి నక్క నరసమ్మ ,జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు, మనవళ్లు, మనవరాళ్లు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాలను స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు, కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# లంక గ్రామాలలో కారు డ్రైవింగ్ నేర్చుకునే వారికి మంచి అవకాశం.

**ఆలమూరు,జూలై 29,(ప్రజాజ్యోతిన్యూస్ ):**లంక గ్రామాలలో కారు డ్రైవింగ్ నేర్చుకునే వారికి మంచి అవకాశం. ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన రాయుడు వెంకటేష్ (సెల్ నెంబర్ 9949959386) ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్ ద్వారా కారు డ్రైవింగ్ నేర్చుకోవచ్చు.



# వరి సాగు వద్దు,ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి

## ఏవో అమర్ నాథ్ రెడ్డి

## పంటల బీమా నమోదు చేసుకోండి




**దువ్వూరు,జులై 29( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడిండ్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎలినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉంది ప్రాజెక్టులకు నీరు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉన్నది కావున రైతులందరూ వరి సాగు చేయొద్దని వరికి ఎక్కువ నీరు అవసరం అవుతుందని దాని బదులు ప్రత్యామ్నాయంగా పంటలైన మినుము కంది,పెసర,జొన్న తదితర పంటలు సాగు చేసుకోవాలని ప్రస్తుతం సాగుచేసిన మొక్కజొన్న పసుపు,మినుము పంటలను నీటి పొదుపుగా వాడుకొని డ్రిప్పు స్పింకులర్లు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నది డ్రిప్ స్ప్రింకలర్స్ ద్వారా నీటిని అందిస్తూ నీటిని పొదుపు చేయొచ్చని.జులై 31 వ తారీకు వరకు పంటల బీమా చేసుకునే ఉంది వాతావరణ మరియు దిగుబడి ఆధారత పథకం కింద పంటలైన అరటి చీని వేరుశనగ పత్తి పసుపు ఉల్లి మినుము కంది జొన్న పంటలకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉందని రైతులు తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలన్నింటినీ పంట నమోదు అనగా ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ ఉద్యాన సహాయకురాలు జెరూస మరియు రైతులు పాల్గొన్నారు.

# జె ఎన్ యు విద్యార్థి ఐషీ ఘోష్ పై పోలీసుల అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, సిఐటియు, కెవిపిఎస్ నిరసన




**గుంతకల్లు జులై 29 (ప్రజా జ్యోతి):** జె ఎన్ యు విద్యార్థి ఐషీ ఘోష్ పై పోలీసుల అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తూ బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ, సిఐటియు, కెవిపిఎస్ నిరసన ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు జగ్గల రమేష్ మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఐషే ఘోషను అక్రమంగా అరెస్ట్ చేసేందు కు ఢిల్లీ పోలీసులు యత్నించారు. ఆమె కోసం మంగళవారం సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయం ఏకేజీ భవన్ లోకి ఎలాంటి అను మతులు లేకుండానే ప్రవేశించారు. అదే సమయంలో అక్కడే ఉన్నా ఎంపీ జాన్ బ్రిట్టాస్ పోలీసు లను చర్యలను తీవ్రంగా ఖండించారు. ఎలాంటి అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయంలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. యూనిఫామ్‌లు లేకుండా, ప్రయివేటు వాహనంలో తరలివచ్చారని, జెన్ జీ నిరసనలకు మద్దతుగా నిలిచిన వామపక్ష విద్యార్థు ల పట్ల మోడీ ప్రభుత్వం అనుచితంగా వ్యవహరిస్తుందని, ఒక రాజకీయ పార్టీ కార్యాలయంలోకి పోలీసులు అక్రమంగా చొరబడటం, విద్యార్థి ఉద్యమ నాయకులపై కొనసాగుతున్న వేధింపులు మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న దాడులకు నిదర్శనం, విద్యార్థులు లేవనెత్తుతున్న న్యాయమైన సమస్యలను పరిష్క రించాల్సిన ప్రభుత్వం, పోలీసు అధికారాన్ని ఉప యోగించి వారిని బెదిరిం చడం, గొంతు నొక్కడం, నిరసనలను నేరంగా ముద్రించే ప్రయత్నం కొన సాగుతోందని ఆరోపించారు. ఈ చట్ట విరుద్ధ చర్యలను ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తోందని, న్యాయం, విద్యాహక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతు న్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, సిఐటియు తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తోందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చిన్న, జాక్, చందు, చరణ్ సాయి, దివాన్, మురళి, కేశవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్ ఓయస్ రైడ్స్, రాపిడోను వెంటనే రద్దు చేయాలని సిఐటీయు ఆధ్వర్యంలో ఆర్టీఓ కు వినతి



**గుంతకల్లు జూలై 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లులో అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ రాపిడో, ఓయస్ రైడ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ భగత్ సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆర్టీఓకి, ఒకటవ పట్టణ సీఐ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ ఆటో యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్. శివ మాట్లాడుతూ రాపిడో టూ వీలర్ వల్ల వేలాది మంది ఆటో కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతింటోందని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికుల రవాణా కొనసాగుతున్న ప్పటికీ అధికారులు సమర్థ వంతమైన చర్యలు తీసుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలంటే టూ వీలర్ రాపిడో, ఓయస్ రైడ్స్ ను పూర్తిగా నిలిపివే యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ఓయస్ రైడ్స్, రాపిడో టూ వీలర్లను సీజ్ చేస్తాం, అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే భారీ జరిమానా విధిస్తాము అని తెలియజేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధిని కాపాడేం దుకు రవాణా శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ హామీతో ఆందోళనను తాత్కాలికంగా విరమించిన ఆటో కార్మికులు, ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకొని టూ వీలర్ రాపిడో ను పూర్తిగా నిలిపివేయా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు సుంకన్న, కట్టబడి మోహన్, ధన, ఓబులపతి పామన్న, జాఫర్, రాజేశ్, రుద్ర పక్రుదిన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థినులకు సైబర్ భద్రత,డిజిటల్ అక్షరాస్యత,బాలల హక్కులపై అవగాహన

### --టీనేజ్ గర్భధారణ,బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక కార్యక్రమం

### --సీడీపీవో పద్మావతి,జె అన్నవరం పీహెచ్‌సీ వైద్యులు జయరాం,నాగలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం

### --ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పెంటకోట మోహన్




**కాకినాడ జిల్లా జూలై 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** టీనేజ్ గర్భధారణ,బాల్య వివాహాల నివారణ,సైబర్ భద్రత,డిజిటల్ అక్షరాస్యతపై ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి మరియు జె అన్నవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జయరాం,డాక్టర్ నాగలక్ష్మి,స్కిల్ డెవలప్మెంట్ హబ్ ఇన్‌చార్జి సత్యవతి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శారద అధ్యక్షతన ఏపీ సోషల్ వెల్ఫేర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొల్లపెల్లి బుజ్జి,లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత,డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా వినియోగించే విధానం,బాలల రక్షణ చట్టాలు, పోక్సో చట్టం,టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే సమస్యలు, బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరించారు. అలాగే విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్య ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, వృత్తి మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ విస్తరణ అధికారి సూర్యకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, అంబేత్కర్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

# పైడిమెట్ట లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సమావేశం




**తాళ్లపూడి, జూలై 29, ప్రజాజ్యోతి న్యూస్** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను రైతులకు వివరించేందుకు కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు తాళ్లపూడి తహసీల్దార్ సి.హెచ్. లావణ్య, మండల వ్యవసాయ అధికారి రుచితతో కలిసి తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కె ఆనంద రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించే పద్ధతులను పాటిస్తూ రైతులు నీటి పొదుపు సాగు పద్ధతులను అనుసరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే అవకాశాలు అందిపుచ్చుకోవాల్సి ఉందన్నారు. తక్కువ వర్షపాతం, నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనువైన పంట రకాలను ఎంపిక చేసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు అవకాశాలను పరిశీలించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు

# విశేష పుష్పలంకరణతో సాయినాధుని పల్లకీసేవ.



**ముత్తుకూరు, జూలై 29 ( ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతాన కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయినాధుని పల్లకి సేవ మహోత్సవం విశేష పుష్పాలంకరణతో అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. ఆలయ ప్రాంగణంలో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఈ కార్యక్రమాన్ని చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శనం చేసుకున్నారు. విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాధుని నామస్మరణ చేస్తూ భక్తితో పరవశించిపోయినారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో పూజా కార్యక్రమాలు జరిగినాయి. కార్య నిర్వాహకులుగా కీర్తిశేషులు తలారి పెంచలయ్య, సరస్వతి కుటుంబ సభ్యులు తలారి శివానంద్ తో పాటు ఆలయ సంరక్షణ కమిటీ సభ్యులు మారుబోయిన శ్రీనివాసులు,యాక సిరి వసంత కృష్ణయ్య, సూరిశెట్టి సుబ్రహ్మణ్యం, పగడాల మురళీ మోహన్ రావు, మద్దిశెట్టి మురళీధర్ రావు, బాలు ఏడుకొండలు, నోరు రాధాకృష్ణయ్య, యేకొల్లు చంద్రశేఖర్,యాకసిరి బాలయ్య, బొరగల వెంకట రమణయ్య, యాకసిరి మల్లికార్జున, బచ్చయ్య గారి ఆనంద్, కాల్తిరెడ్డి శేఖర్, భక్తులు వ్యవహరించారు. కాకడ హారతి, పాలాభిషేకం, భజన, పల్లకీ సేవ, మధ్యాహ్న హారతి, అన్నదానం సంధ్యా హారతి, శేజ్ హారతి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ జరిగింది. ప్రత్యేక పుష్పాలంకరణతో బాబా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సదానంద్ రవిదాస్ జయంతి



**తాళ్లపూడి, జూలై 29 ,ప్రజాజ్యోతి న్యూస్** సంత్ సదానంద్ రవిదాస్ మహారాజ్ (సంత రవిదాస్) 14-15 శతాబ్దాలకు చెందిన ప్రముఖ భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మిక గురువు. ఆయన ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసి (కాశీ) సమీపంలో జన్మించారు. కుల, మత భేదాలు లేని సమ సమాజం కోసం, మానవతా విలువలను కాపాడటం కోసం ఆయన తన జీవితాంతం బోధనలు చేసేవారు. ఆయన జ్ఞాపకార్థం బుధవారం తాళ్లపూడి మండలం తాళ్లపూడి లో 650 వ జయంతి ఉత్సవాలను భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ ఆదర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు వెలుగుబంటి బాలకృష్ణ,గోకవరపు జితేందర్ రవి, జొన్నకూటి రవితేజ, మండల యువ మోర్చా అధ్యక్షులు ప్రగడ సత్యనారాయణ ఎం సత్యనారాయణ వి శ్రీనివాస్,చి హెచ్, శ్రీనివాస్ మరియు బి జె పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మదేవం గ్రామానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక.

**టిడిపి నాయకులు కొత్తపల్లి.**




**ముత్తుకూరు ,జూలై 29( ప్రజా జ్యోతి)** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం సాయంత్రం బ్రహ్మ దేవం గ్రామానికి విచ్చేస్తున్నట్లు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ బుధవారం తెలిపారు. రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం పై ఇంటింటి ప్రచారం నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభం చేస్తారని ఆయన వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు తోపాటు నాయకులు విచ్చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హత గలస్థానిక మహిళలకు అంగనవాడి ఆయా పోస్ట్ కేటాయించకుండా స్థానిక అర్హత లేని మహిళలకు పోస్ట్ కేటాయించడం పై సర్స్ పోదర్ గ్రామస్తులు వారం రోజులుగా నిరసన.

అంగన్వాడి కేంద్రానికి పిల్లలను పంపించేది లేదని తీర్మానం.





**అనంతగిరి మండలం. జూలై 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ఇటీవల కాలంలో అంగన్వాడి కేంద్ర కార్యకర్త.ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం మండల ప్రజలు తెలిసిందే. అయితే ఎటువంటి అర్హత లేని మహిళ అభ్యర్థిని లను ఆయా పోస్టులకు ఎంపిక చేయడం పైసర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి ఇందులో భాగమే సరస్సు పోదర్ గ్రామం ఒకటి. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి. సరస్సు పోదర్ గ్రామ అంగన్వాడీ కేంద్రానికి ఆయా పోస్ట్ మంజూరు కాగా స్థానిక అర్హత పొందిన మహిళకు అంగన్వాడి కేంద్ర ఆయా పోస్ట్ కు ఎంపిక చేయకుండఅధికారులు స్థానికేతర మహిళ ను ఆయా పోస్ట్ కు ఎంపిక చేయడం సమంజసం కాదని సరస్సు పొదరు గ్రామస్తులు పిల్లలను అంగనవాడి కేంద్రానికి పంపించకుండా నేటికీ వారం రోజులుగా నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక మహిళలకు ఆయా పోస్ట్ కేటాయిస్తేనే తమ పిల్లలను అంగనవాడి కేంద్రానికి పంపించడం జరుగుతుందని గ్రామ పెద్దలు బోయిన ఆనందరావు. బోయిన దావీద్. కోనేపు రామ్మూర్తి. కే గోపి. సుందర్ రావు. బోయిన గంగులు. బోయిన గంగరాజు. బోయిన భాస్కరరావు. స్థానిక మహిళలు బుధవారం నాడు విలేకరులకు తెలిపారు. స్థానిక ఐ.సి.డిఎస్.పి.ఓ కు లిఖితపూర్వకంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టి వాస్తవాలను పరిగణలోకి తీసుకునే వరకు న్యాయ పోరాట నిరసన కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతవరకు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించేది లేదని పి.ఓకితెలిపినట్లు సమాచారం

# కరుణ్ రాజుకు 'రాజా సింహ నేషనల్ అవార్డు'.. ట్రస్ట్ సభ్యుల హర్షం



**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం:లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఫౌండర్ ఱ చైర్మన్ టి.కామేశ్వర్రావు (కరుణ్ రాజు)కు ప్రతిష్ఠాత్మక 'రాజా సింహ నేషనల్ అవార్డు' లభించడం పట్ల ట్రస్ట్ సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళానిలయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆయనకు ఈ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసింది.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు గుదె గణేష్, పితాని ఉదయ్, ఎమ్.స్వామి తదితరులు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, సామాజిక సేవ, పేదల సంక్షేమం, యువత అభివృద్ధి కోసం కరుణ్ రాజు నిరంతరం కృషి చేస్తున్నారని వారు కొనియాడారు. ఆయన నాయకత్వంలో ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజాదరణ పొందిందని గుర్తుచేశారు.ఆయన సేవా దృక్పథానికి దక్కిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు.. ట్రస్ట్ సభ్యులలో మరింత ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలకు ఇది ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. కరుణ్ రాజు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ నిర్ణయించిన సమయానికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

: పిడిఎస్ యు



**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, మధ్యాహ్న భోజనంలో జాప్యం జరిగితే సహించేది లేదని పి డి ఎస్ యు నాయకులు అన్నారు. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వర జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్ ఎస్.కె.పి జూనియర్ కళాశాల అధ్యక్షులు కే.భాస్కర్, పట్టణ అధ్యక్షులు టి.సాయి కళాశాల పట్టణ నాయకులు అజయ్,సాయి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# త్రయంబకేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** బుధవారం మహారాష్ట్రలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం త్రయంబకం త్రయంబ కేశ్వర మూడు లింగాల ఒకే చోట ఉన్నటువంటి త్రయంబకేశ్వరం స్వామివా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈసందర్బంగా అక్కడ ఆలయ ప్రతినిధులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి







**ఎమ్మిగనూరు, జులై 29(ప్రజా జ్యోతి ):** పట్టణ సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణానికి బనవాసి సమీపంలో బుధవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ రూరల్ కమల్, కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా ) ఛైర్మన్ సోమిసేట్టి వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషన్ ర్ తో కలిసి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ ఎమ్మిగనూరు అభివృద్ధి చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలవనుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లో విశాలమైన అంతర్గత రహదారులు, నిరంతర తాగునీటి సరఫరా, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనంతో కూడిన పార్కులు, సకల మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత ప్రణాళికాబద్ధంగా ఈ ప్రాజెక్టును రూపుదిద్దుతున్నామని, దీని ద్వారా మెరుగైన నివాస వసతులు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి ఎమ్మిగనూరు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బనవాసి పరిసర ప్రాంతం విద్య, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు భవిష్యత్‌లో కీలక కేంద్రంగా అవతరించబోతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నవోదయ విద్యాలయం, ఏపీఆర్ఎస్, ఏపీఆర్జేసీ విద్యాసంస్థలు, ఎంఎస్ఎంఈ ఱ టెక్స్టైల్ పార్క్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, సీమెన్ ఫ్రోజన్ బుల్స్ స్టేషన్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఏర్పాటు కావడం ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం విమానాశ్రయం మరో మైలురాయి

- 31 నెలల కాలవ్యవధిలో విమానాశ్రయం నిర్మాణం చేపట్టడం గర్వించదగ్గ విషయం
- విజయనగరం చరిత్రలోనే దేశ ప్రధాని ప్రారంభోత్సవానికి విచ్చేయడం గర్వకారణం
- కూటమి ప్రభుత్వ చొరవతో తక్కువ సమయంలోనే అత్యంత సుందరంగా నిర్మాణం
- ఆగస్టు 1 ప్రారంభోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు అన్ని పంచాయతీల నుంచి ప్రజలు భారీగా తరలిరావాలి
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పిలుపు





రణస్థలం, ప్రజాజ్యోతి న్యూస్ : ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం చిరస్థాయిగా నిలిచిపోతుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు వేగవంతమవుతున్నాయి. ఈ మేరకు ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బందితో పిన్నింటి వెంకట భానోజీ నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కేవలం 31 నెలల వ్యవధిలో ఇంత భారీ స్థాయిలో విమానాశ్రయ నిర్మాణం పూర్తికావడం విశేషమన్నారు. సుమారు మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను కూడా ఒకేచోట అందించే అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజలకు చిరకాలం గుర్తుండిపోయే వరమని అన్నారు. ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు, ఉపాధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి మరింత వేగం పుంజుకుంటాయని ఆయన పేర్కొన్నారు.విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి బలమైన పునాదులు వేస్తాయన్నారు. విజయనగరం జిల్లా చరిత్రలో తొలిసారిగా దేశ ప్రధాని విమానాశ్రయ ప్రారంభోత్సవానికి హాజరుకానుండటం జిల్లాకు గర్వకారణమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు వేగంగా పూర్తయిందని కొనియాడారు. నిర్మాణ పనుల ప్రతి దశను స్థానిక నాయకులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన నిధులు సమకూరేలా కృషి చేశారని చెప్పారు.పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వర రావు కు ఉత్తరాంధ్ర ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. రాబోవు తరాలకు మనం గొప్పగా చెప్పుకోవడానికి ఈ ఆగష్టు 1 వ తేదీన జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎచ్చెర్ల నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక వేడుకను విజయవంతం చేయాలని పిన్నింటి భానోజీ నాయుడు పిలుపునిచ్చారు.


# అంగన్వాడి కేంద్రానికి పిల్లలను పంపించేది లేదని తీర్మానం

అర్హత గలస్థానిక మహిళలకు అంగనవాడి ఆయా పోస్ట్ కేటాయించకుండా స్థానిక అర్హత లేని మహిళలకు పోస్ట్ కేటాయించడం పై సర్స్ పోదర్ గ్రామస్తులు వారం రోజులుగా నిరసన.



**అనంతగిరి మండలం. జూలై 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ఇటీవల కాలంలో అంగన్వాడి కేంద్ర కార్యకర్త.ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం మండల ప్రజలు తెలిసిందే. అయితే ఎటువంటి అర్హత లేని మహిళ అభ్యర్థిని లను ఆయా పోస్టులకు ఎంపిక చేయడం పైసర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి ఇందులో భాగమే సరస్సు పొదర్ గ్రామం ఒకటి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి. సరస్సు పోదర్ గ్రామ అంగన్వాడీ కేంద్రానికి ఆయా పోస్ట్ మంజూరు కాగా స్థానిక అర్హత పొందిన మహిళకు అంగన్వాడి కేంద్ర ఆయా పోస్ట్ కు ఎంపిక చేయకుండఅధికారులు స్థానికేతర మహిళ ను ఆయా పోస్ట్ కు ఎంపిక చేయడం సమంజసం కాదని సరస్సు పొదరు గ్రామస్తులు పిల్లలను అంగనవాడి కేంద్రానికి పంపించకుండా నేటికీ వారం రోజులుగా నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక మహిళలకు ఆయా పోస్ట్ కేటాయిస్తేనే తమ పిల్లలను అంగనవాడి కేంద్రానికి పంపించడం జరుగుతుందని గ్రామ పెద్దలు బోయిన ఆనందరావు. బోయిన దావీద్. కోనేపు రామ్మూర్తి. కే గోపి. సుందర్ రావు. బోయిన గంగులు. బోయిన గంగరాజు. బోయిన భాస్కరరావు. స్థానిక మహిళలు బుధవారం నాడు విలేకరులకు తెలిపారు. స్థానిక ఐ.సి.డిఎస్.పి.ఓ కు లిఖితపూర్వకంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టి వాస్తవాలను పరిగణలోకి తీసుకునే వరకు న్యాయ పోరాట నిరసన కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతవరకు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించేది లేదని పి.ఓకితెలిపినట్లు సమాచారం

# గురు పౌర్ణమి సందర్భంగా సాయినాథుని దర్శించుకున్న యాళ్ల జగదీష్



**శంఖవరం, ప్రత్తిపాడు: జులై 29, (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రత్తిపాడు మండలం రౌతు పాలెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ సీబీఎన్ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్ సాయినాథుని దర్శించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ గురు పౌర్ణమి రోజున సాయినాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నిమ్మల రాంబాబు, ఇళ్ల అప్పారావు, చక్కపల్లి మందేశ్వర రావు, సీనియర్ జర్నలిస్ట్ రెడ్నం మురళి, గంటా విష్ణు, లింగంపల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నరు,

# దుర్గాడలో వైభవంగా శాకాంబరి దేవి అలంకరణ

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి) ప్రతినిధి .బోర శివారెడ్డి..** "శాకాంబరి దేవి నమోస్తుతే" అంటూ భక్తజనం చేసిన లలితా నామస్మరణతో దుర్గాడ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పంచాయతన సమేత ఉమారామ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆషాఢ వ్యాస పూర్ణిమను పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆషాఢ మాస ముగింపు, పవిత్ర వ్యాస పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి.ఆలయ ప్రధాన అర్చకులు చెరుకూరి వీరబాబు మరియు దత్తు సోదరుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ లలితా దేవి అమ్మవారికి, స్వామివారికి శాస్త్రోక్తంగా 'ఏకాదశ రుద్రాభిషేకం' నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నూతన పట్టు వస్త్రములతో, స్థానిక వ్యవసాయదారులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన వివిధ రకాల తాజా కూరగాయలతో 'శాకాంబరి దేవి'గా నయనానందకరంగా అలంకరించారు. అమ్మవారి ఈ విశేష అవతారాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమంగళీలు అందరూ కలిసి ఏకకంఠంతో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన' పూజలు నిర్వహించారు. లలితా దేవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి మంగళ నీరాజనాలు, వేద పండితులచే మంత్రపుష్పాలు సమర్పించారు.

**పర్యవేక్షించిన సేవా సభ్యులు**

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దర్శనాలు సజావుగా సాగేలా ఆలయ సేవా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. క్యూ లైన్లను క్రమబద్ధీకరిస్తూ భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ఆనందాశ్రమంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**స్వామి శ్రీనివాస నంద సరస్వతీని కలిసిన పోకతోట సింహాచలం**





**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కృష్ణాపురం (గారపేట) గ్రామంలో ఏపీ సాధుపరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాస నంద సరస్వతీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు , నరసన్న పేట నియోజకవర్గం ఇంచార్జి బి.ఎల్. ఏ 1 పోకతోట సింహాచలం ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ కి శాలువాతో సత్కరించి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ పోకతోట సింహాచలం సేవలను స్వామీజీ ప్రశంసించారు. సమాజ సేవ, ధార్మిక విలువల పరిరక్షణలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతా వరణం లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండలి ఇంచార్జ్ కోరుకోల రామారావు చింతాడ యోగి, మెట్ట ధనుంజయరావు, విజయ్, శ్రీను,భక్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-సీఐ వైఆర్కే శ్రీనివాస్**

**విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన.. మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యం**

**--డ్రగ్స్,లవ్ ట్రాప్స్,ర్యాగింగ్‌పై పెద్దాపురం పోలీసుల హెచ్చరిక**



**కాకినాడ జిల్లా జూలై 29 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, మహిళలు, చిన్నారుల భద్రతపై బాధ్యతాయుత దృక్పథం పెంపొందించే లక్ష్యంతో పెద్దాపురం పోలీసులు మహారాణి కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. మహిళల భద్రత,శక్తి యాప్ వినియోగం సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం,ఈగల్ క్లబ్,లవ్ ట్రాప్స్,యాంటీ ర్యాగింగ్,సామాజిక బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.మహిళలపై నేరాల నివారణ,మహిళా రక్షణ చట్టాలు,బాల్య వివాహాల దుష్పరిణామాలు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,పోక్సో చట్టం,సైబర్ మోసాల నుంచి రక్షణ, రోడ్డు భద్రతా నియమాలు,శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు వివరించారు.కాలేజీకి వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 100,112,శక్తి యాప్ లేదా సీఐ మొబైల్ నంబర్ 9440904844కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఇంటి దొంగతనాలు బ్యాగ్ లిఫ్టింగ్,ద్విచక్ర వాహనాల చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, ఆ విషయాలను తల్లిదండ్రులు, పరిసర ప్రజలకు కూడా తెలియజేయాలని కోరారు.కాలేజీ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలతో తిరగరాదని బస్ షెల్టర్ వద్ద అనవసరంగా గుంపులుగా చేరి కాలక్షేపం చేయరాదని సూచించారు. మహిళలు,చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో మహారాణి కళాశాల ప్రిన్సిపాల్ ఎ సత్యనారా యణమూర్తి, అధ్యాపకులు ఎం వి ఎల్ భానుమూర్తి,జి జ్యోతిమయి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను కాపాడుకుందాం

**:సబ్ డి ఎఫ్ ఓ అనూష**




**దేవీపట్నం జూలై 29(ప్రజా జ్యోతి):** జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట జిల్లా పరిషత్ పాఠశాల, శరభవరం ఆశ్రమ పాఠశాలలో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనూష ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, జీవవైవిధ్య ప్రాధాన్యతపై చైతన్యం కల్పించే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్.డీ.ఎఫ్.వో అనూష మాట్లాడుతూ పులి మన దేశ జాతీయ జంతువని, అడవుల పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో పులుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అడవులు, వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పులులు అంతరించిపోకుండా ప్రభుత్వం చేపడుతున్న సంరక్షణ చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.విద్యార్థులకు పులుల జీవన విధానం, వాటి నివాస ప్రాంతాలు, వేట నియంత్రణ, అడవుల పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రకృతి సంపదను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ డి.ఎఫ్.ఓ అనూష,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ రామకోటి, హరీష్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ప్రియాంక, ఆనంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

**- జైల్లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ను కలవడానికి విచ్చేస్తున్న జగన్**

**- పార్టీ కేడర్ హాజరు కావాలి**


**- శ్రీకాకుళం కొత్త రోడ్డు జంక్షన్ కు చేరుకోవాలి**

**- మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు గురువారం నాడు శ్రీకాకుళం జిల్లాకు విచ్చేయనున్నారని పొందూరు మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపారు. అంపోలు జైల్లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ను కలవడానికి విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు మధ్యాహ్నం 1 గంటకు కొత్త రోడ్డుకు చేరుకోకున్నారని పొందూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వివిధ హోదాల్లో గల నాయకులు ,పార్టీ అనుబంధ సంఘ సభ్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొని జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వద్దిరాలలో 'సన్ డే' సినిమా షూటింగ్.. ప్రధాన పాత్రల్లో గ్రామస్తులు విశ్వనాథ్, సురేష్



**ప్రజా జ్యోతి మైలవరం** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో 'సన్ డే' సినిమా షూటింగ్ కొనసాగుతోంది. సూర్యుడు ఉదయించకపోతే భూమిపై జీవరాశులు, వ్యవసాయం, పర్యావరణం మరియు ప్రజల దైనందిన జీవితంపై కలిగే ప్రభావాలను ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.ఈ చిత్రంలో వద్దిరాల గ్రామానికి చెందిన విశ్వనాథ్ ,సురేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో స్థానిక కళాకారులకు కూడా అవకాశాలు కల్పిస్తున్నారు. చిత్రీకరణను వీక్షించేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపుతుండగా, తమ గ్రామానికి చెందిన యువకులు ప్రధాన పాత్రలు పోషించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సామాజిక సందేశంతో రూపొందుతున్న 'సన్ డే' చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉండనుందని చిత్ర యూనిట్ తెలిపింది. ప్రస్తుతం వద్దిరాల గ్రామంలోని పలు ప్రాంతాల్లో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోంది.

# హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**--సెల్‌ఫోన్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్‌పై భారీ జరిమానాలు**

**--ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్**



**కాకినాడ జిల్లా జూలై 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్,అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ట్రాఫిక్ 1 ఎస్సై ఎన్ రమేష్ తెలిపారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో,అదనపు ఎస్పీ ఎం కిషోర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం టౌన్ హాల్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సెల్‌ఫోన్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,బైక్ స్టంట్స్, మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేసిన వారికి 'గుడ్ సమరిటన్' పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని,ప్రమాదం జరిగిన తర్వాత ఏడు రోజుల వరకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.జీబ్రా క్రాసింగ్ వినియోగం,ట్రాఫిక్ సంకేతాల ప్రాధాన్యతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లు డిజిటల్ విధానంలో చెల్లించండి

**: ఏడి నాగేంద్ర కుమార్**



**గుంతకల్లు జులై 29 (ప్రజా జ్యోతి):** ఏపీఎస్ పిడిసిఎల్ విద్యుత్ బిల్లులను ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, బి బి పిఎస్ యాప్‌ల ద్వారా నేరుగా విద్యుత్ బిల్లును చెల్లించే సౌకర్యం బుధవారం నుంచి మళ్లీ అందుబాటులోకి వచ్చిందని గుంతకల్లు విద్యుత్ శాఖ ఏడి నాగేంద్ర కుమార్ వినియోగదారులకు సూచించారు. చెల్లింపు విధానం సంబంధిత యాప్ ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాపలను ఓపెన్ చేసి ఏపీ ఎస్ పీ డీ సీ ఎల్ ను ఎంపిక చేయండి. మీ 13 అంకెల సర్వీస్ నంబర్ నమోదు చేసి, ఒకసారి జోడించండి. అనంతరం విద్యుత్ బిల్లుల ను నేరుగా ఆన్‌లైన్‌లో సులభంగా చెల్లించవచ్చు. గత కొంతకాలంగా ఈ సౌకర్యం అందుబాటులో లేకపోయి నా, ప్రస్తుతం తిరిగి అమలులోకి తీసుకురాబ డింది. అందరూ ఈ డిజిటల్ చెల్లింపు విధానాన్ని వినియోగించు కొని, సురక్షితంగా మరియు సులభంగా విద్యుత్ బిల్లుల ను చెల్లించగలరు అని ఏడి నాగేంద్రకుమార్ విద్యుత్ వినియోగదారులకు తెలియజేశారు.

# సోకులేరు వ్యూ పాయింట్ విషాదం.. రెండో రోజూ కొనసాగిన గాలింపు...

**పెండెం బాబీ, పెండెం కళ్యాణ్ కోసం విస్తృతంగా శోధన**


**భారీ నీటి ప్రవాహంతో మృతదేహాలు లభ్యం కాలేదు**

**రేపు కూడా కొనసాగనున్న గాలింపు చర్యలు**



**మోతుగూడెం, జూలై 29:** ప్రజా జ్యోతి చింతూరు మండలం చడలవాడ పంచాయతీ పరిధిలోని తులసిపాక గ్రామ సమీపంలోని సోకులేరు వ్యూ పాయింట్ వద్ద నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం గ్రామానికి చెందిన పెండెం బాబీ, పెండెం కళ్యాణ్ కోసం బుధవారం రెండో రోజూ గాలింపు చర్యలు కొనసాగించారు. చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మోతుగూడెం ఎస్.ఐ. అబ్దుల్ నాసిర్ హుస్సేన్, ఏఎన్ఎస్ బృందం, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు, స్థానిక గజ ఈతగాళ్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా గాలింపు చేపట్టారు. అయితే, నీటి ప్రవాహం తీవ్రంగా ఉండటం, ప్రతికూల పరిస్థితులు నెలకొనడంతో ఇప్పటివరకు గల్లంతైన ఇద్దరి మృతదేహాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. గాలింపు చర్యలు గురువారం కూడా కొనసాగనున్నట్లు వెల్లడించారు.

# చాగలమర్రిలో భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





**చాగలమర్రి , జులై29( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** గురుపౌర్ణమిని పురస్కరించుకొని చాగలమర్రి మండల కేంద్రంలో బుధవారం వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. సాయినాధుని ఆలయంలో వేకువ జాము నుంచే సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగడ హారతి, పంచా మృతాభిషేకం నిర్వహించారు.సాయి బాబా భక్తులు జోలెలు పట్టుకొని బిక్ష స్వీకరించి అమ్మవారిశాల నుంచి నగర సంకీర్తనలతో సాయిబాబా మందిరం వరకు కొనసాగారు.కైప వెంకట నరసింహ శాస్త్రి ఆధ్వర్యములో శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర ప్రసంగించి సామూహికంగా భక్తులచేత శ్రీ సాయి సత్యవ్రతం నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా సమీప గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు వేలాది మంది తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ పుష్పాలంకరణ కొరకు సంజీవకుమార్ సతీమణి సుజాత కుటుంబసభ్యులు సహకరించారు. మధ్యాహ్నం 1000మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సాయిబాబా ఆలయంలో మేళతాళాలతో, ప్రత్యేక పుష్పాలంకరణతో సాయిబాబా పల్లకి సేవ సాయిభజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకుమాని నాగభూషణం సతీమణి విజయలక్ష్మి సుంకు వెంకటరమణ సతీమణి కాంచన ఆధవేణి సుబ్బరావు సాయి భక్తులు బొడ్డు విజయభాస్కర్ రెడ్డి కాశీనాథ్ ,నవీన్ కుమార్ రెడ్డి చరణ్ నవీన్ తేజ్ , శివమ్మ నాగేశ్వరి రామన్జమ్మ సుప్రజ మంజుల అనూష వైష్ణవి సురేఖ రితుష భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం ఏర్పాటు





**చాగలమర్రి , జులై 29 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలోని స్థానిక కేరళ హాస్పిటల్ నందు బుధవారం నాడు నంద్యాల ఉదయానంద హాస్పిటల్ సిబ్బందిచే ఉచిత కిడ్నీకి మరియు కంటి వైద్య శిబిర కార్యక్రమానికి సంబంధించిన ప్రముఖ వైద్య నిపుణులైన డాక్టర్ కే ప్రశాంత్ బాబు కిడ్నీకి సంబంధించిన సమస్యలను మూత్రపిండము మరియు మూత్ర వ్యాధుల సంబంధిత శస్త్ర చికిత్సకు సంబంధించిన పేషెంట్లను క్లుప్తంగా చూసి పేషెంట్లకు వైద్యానికి సంబంధించిన మందులు ఇచ్చి ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఉదయానందకు హాస్పటల్ కు రావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిడ్నీ మరియు మూత్రపిండము మూత్ర వ్యాధుల సంబంధిత పేషెంట్లు 35 మంది వచ్చారని తెలిపారు. అలానే కంటి వైద్య నిపుణులైన డాక్టర్ ఎం భవ్య శ్రీ ఆధ్వర్యంలో దాదాపుగా 30 మంది కంటి చూపుతో బాధపడుతున్న పేషంట్లను ప్రత్యేకంగా చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ బాబు,డాక్టర్ భవ్య, శ్రీ ఆప్టిమెట్రిస్ట్ రెహమాన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అశోక్, మాసూల్దార్ ఎ.రహమాన్ జనరల్ మేనేజర్ వైద్య బృందం పాల్గొని ఈ కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన కేరళ హాస్పిటల్ డాక్టర్ ప్రకాష్ జార్జ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# భోగాపురం ప్రారంభోత్సవానికి తరలిరావాలి

**– ప్రత్యేక బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు**

**– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆగస్టు 1 వ తేదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు అందరూ తరలిరావాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక మైలురాయి అని అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవం లో భాగంగా జరగనున్న ప్రధాని బహిరంగ సభకు ప్రజలను సమీకరణ చేస్తూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. పొందూరు మండలంకు సంబంధించి కేటాయించబడిన ఆరు బస్సులలో ముందుగా నిర్ణయించబడిన కేంద్రాలలో సుమారు 300 మంది ప్రజలను బస్సులలో తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఏపీ.యం,ఏపీ.ఓ, పంచాయతీ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలన్నారు. పొందూరు ,లోలుగు, తాడివలస రాపాక 1, మల్కాం , కింతలి గ్రామాలలో బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఉదయం 5 గంటలకు మీకు కేటాయించిన బస్సులలో ప్రజలను మొబలైజేషన్ చేసి ఉదయం 6 గంటల్లోపు బస్సులలోకి ఎక్కించాలన్నారు. బహిరంగ సమావేశం అనంతరం ప్రజలను తిరిగి క్షేమంగా తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ. ఓ పైల శ్రీనివాస రావు ఏపియంలు గురుగుబెల్లి శ్యామల రావు, ఆర్ రామ్మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.


# ఘనంగా వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) జన్మదిన వేడుకలు



**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** దివంగత మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు (చిన్నబాబు) జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు, కార్యకర్తలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు జన్మదినం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకొని, కసాపురం గ్రామం నుండి గుంతకల్లు పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద గల తన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తన కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి, శాలవాలు, పూలమాలలు వేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డోన్( ప్రజా జ్యోతి) జూలై 29

# గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న యువనేత బుగ్గన అర్జున్,



నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోగురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డిడోన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ హైవే నందు ఉన్న శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు,సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, రైతులకు సాయిబాబా దయవల్ల వర్షాలు తొందరలోనే వానలు బాగా పడి పంటలు బాగా వచ్చి రైతులు ఆనందంగా ఉండాలని ఆ బాబాని ప్రార్థించానుఅని తెలిపారు,అనంతరం ఆలయఅర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి, అక్కడకు విచ్చేసిన భక్తులందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ గురు, ఆలయ కమిటీ సభ్యులు,రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, డోన్ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, జడ్పిటిసి నటరాజ్, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు=జు రాజవర్ధన్, దినేష్ గౌడ్ చంద్రశేఖర్, మల్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకులప్ప మృతి నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు



**కంబదూరు, జూలై 29:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు బోయకుంటి ఆకులప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు బుధవారం చెన్నంపల్లి గ్రామానికి చేరుకుని ఆకులప్ప భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల ఎంపీపీ భీమేష్, శెట్టూరు మండల ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి వెంకటేశులు, పైడిపాటి రాము, ఎంపీటీసీ నరేంద్ర, పంచాయతీ కన్వీనర్ మల్లారెడ్డి, అనిల్, బొమ్మయ్య, అక్కులప్ప, హరీష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు కూన పులి విశ్వనాథ శర్మ వేద మంత్రోర్చనలతో షిరిడీ సాయి బాబా కు పంచామృతాలతో ,పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాస పౌర్ణమి కార్యక్రమం



**డోన్ ప్రజా జ్యోతి జూలై 29** నంద్యాల జిల్లా డోన్ టౌన్,వ్యాస పౌర్ణమి పురస్కరించుకొని ద్రోణాచలంలో ప్రఖండ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి అధ్యక్షతన పాతపేటలోని శ్రీ రామాలయంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. సత్సంగ ప్రముఖ రవినిర్వహణలో జిల్లా ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ శివపురం రామ రాజేష్,మాట్లాడుతూ మన ధర్మాన్ని యుగాల నుంచి మనకు అందిస్తున్న ఆచార్యులందరిని స్మరిస్తూ హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరికి గోత్రం ఉంటుంది అంటే వారు అందరూ ఏదో ఒక ఋషి యొక్క వారసులని, వారి ఆచారాన్ని అందరూ పాటించి ఋషి ఋణం తీర్చుకోవాలని తెలిపారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే శ్రావణమాసానికి ముందు మన ఇళ్లలో ఉండే విరిగిపోయిన, పాత చిత్రపటాలు, విగ్రహాలను సేకరించి 2 ఆదివారాల్లో రామాలయం మరియు వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర వాటిని సేకరించి సంప్రదాయబద్ధంగా. వాటిని నిమజ్జన చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ధార్మిక సంస్థలు, హిందూ బంధువులు పాల్గొనాలని పిలుపునిచ్చా గురు పౌర్ణమి కార్యక్రమానికి వెంకటేశ్వర రెడ్డి, సంఘ్ కర్యవాహ ఘనతే టీచరశ్రీను, పాండురంగస్వామి కమిటీ సభ్యులు లల్లి రావు, డోన్,విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సభ్యులు ఇతర కార్యకర్తలు హాజరయ్యారు.

## ఏలేశ్వరంలో ఘనంగా వీఆర్వో అవసరాల కిషోర్ జన్మదిన వేడుకలు

--ఎమ్మార్వో కె కీర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది



**కాకినాడ జిల్లా జూలై 29 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరంలో వీఆర్వో అవసరాల కిషోర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కె కీర్తి కేక్ కట్ చేయించి కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సహచర రెవెన్యూ అధికారులు,సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కిషోర్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అవసరాల కిషోర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగు,సీనియర్ అసిస్టెంట్ ఆర్ పొన్నాళ్ళు,రెవెన్యూ సిబ్బంది చందు,వెంకటేష్,వీఆర్వోలు సత్యారావు,భారతి,అనిల్,లక్ష్మణ్,మల్ల శ్రీను,రొంగల శ్రీను,మీరా,రామలక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## బ్రహ్మంగారి దర్శనాని కైవచ్చి గుండె పోటు తో భక్తుడు మృతి

బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జులై 29 మండల కేంద్రంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దర్శనానికై వచ్చిన భక్తుడు మఠం ఐదు రోడ్ల కూడలి లో గుండెపోటుతోమృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకుమృతుడు బళ్ళారిజిల్లా, వన్నెలూరు గ్రామానికి చెందిన వన్నప్ప వయసు 55 సంవత్సరాలుగా గుర్తింపు.



# అభివృద్ధి బాటలో తిరుమాలి


ఒకే రోజు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శ్రీకారం
--'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
--అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే
--రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
--24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే
--రూ.1.30 లక్షలతో హ్యాండ్ పంపు ప్రారంభం




**కాకినాడ జిల్లా జూలై 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.తిరుమాలి గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల విద్యుత్ సమస్యలకు పరిష్కారంగా ఏర్పాటు చేసిన 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు తిరుమాలి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కిట్లను ఎమ్మెల్యే సత్యప్రభ అందజేశారు. విద్యార్థులకు నూతన బ్యాగులు, షూస్, బెల్ట్స్, యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా రూ.1.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హ్యాండ్ పంపును ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో పాటు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మండలం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు సూతి బూరయ్య,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పసల సూరిబాబు,యువ నాయకులు సూతి వీర ప్రభాకర్ (బాబులు),చందువోలు రాజా,మాగాపు వీరబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్,నూకతాటి ఈశ్వరుడు, పలివెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వేలంకలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

--ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గండే కాశీ విశ్వనాథ్
-- డోర్ టు డోర్ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే నెహ్రూ
--రెండేళ్లలో వేలంక గ్రామానికి కూటమి ప్రభుత్వం ద్వారా రూ.9.16 కోట్ల సంక్షేమం
--చిల్లంగి-పెద్దనాపల్లి-వేలంక రహదారి అభివృద్ధికి రూ.2.14 కోట్లు మంజూరు
--పాఠశాలలు పరిశీలించిన ఎమ్మెల్యే.. మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆదేశాలు
--రచ్చబండలో ప్రజల సమస్యల స్వీకరణ.. పరిష్కారానికి హామీ



**కాకినాడ జిల్లా జూలై 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, ప్రజల విశ్వాసమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందుతున్న వసతులు,అవసరాలపై ఆరా తీశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ప్రస్తుతం ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. చిల్లంగి నుంచి పెద్దనాపల్లి మీదుగా వేలంక వరకు 3.25 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.2 కోట్ల 14 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.మొదటి టెండర్‌కు స్పందన రాకపోవడంతో రెండోసారి టెండర్లు పిలిచామని,త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.రెండేళ్లలో వేలంక గ్రామానికి కూటమి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.9 కోట్ల 16 లక్షల 63 వేల 500 రూపాయల ప్రయోజనం అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు.ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నియోజవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్లు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు నాయకులు జనపురెడ్డి సుబ్బారావు,కుర్ల చినబాబు,గుడాల రాంబాబు, కంచుమర్తి రాఘవ,గండే చల్లారావు,గండే పెదరాజు గండే రాయుడు,బేతాళ వీరబాబు,బేతాళ మహేష్,ఎరికిరెడ్డి బాబ్జి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పట్టా భూములకు ఊరట చుక్కల జాబితా నుంచి తొలగింపు వేగవంతం



**బాపట్ల జూలై 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నిషేధిత భూముల (చుక్కల భూములు) జాబితా నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ అధికారులు ఈ అంశంలో చూపుతున్న పనితీరు అభినందనీయమన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 24 జిల్లా కమిటీ సమావేశాలు నిర్వహించి వందలాది భూముల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. చుక్కల భూముల నుంచి పట్టా భూముల తొలగింపునకు సంబంధించి వెబ్‌ల్యాండ్ రికార్డులు, రెవెన్యూ దస్త్రాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్లు 444, 445 ప్రకారం నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించే అధికారాలను ఆర్డీవోలకు అప్పగించినట్లు పేర్కొన్నారు. బుధవారం నుంచి ఆర్డీవోలు పూర్తిస్థాయిలో ఈ బాధ్యతలను నిర్వహిస్తారని వెల్లడించారు.ఈ సందర్భంగా 55 దరఖాస్తులపై జిల్లా కమిటీ విచారణ చేపట్టింది. చీరాల, చిన్నగంజాం, కారంచేడు, వేటపాలెం, బాపట్ల, మార్టూరు, వేమూరు, చెరుకుపల్లి మండలాలకు సంబంధించిన కేసులను పరిశీలించారు. మిగిలిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత ఆర్డీవోలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి శ్రీనివాసరావు, ల్యాండ్స్ రికార్డ్స్ శాఖ ఏడీ శేషగిరిరావు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు హరికుమార్, నరసింహారావు, శ్రీదేవి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ

**నందవరం, జూలై 29 (ప్రజా జ్యోతి):** నందవరం మండలంలోని స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. మండల విద్యాధికారి--2 రఘునాథ్ చేతుల మీదుగా కంటి చూపు, వినికిడి, మానసిక వికలాంగులకు అవసరమైన ఉపకరణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ఉపకరణాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, దివ్యాంగ పిల్లలపై వివక్ష చూపకుండా వారికి ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, నాన్ భవిత కేంద్రం సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఈఓ పై విచారణ

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మేజర్ పంచాయితి అధికారుల పొంతన లేని సమాధానాలు టాక్స్ విధించే విషయంలో పొరపాటు జరిగింది ఎక్కువ తీసుకున్నాం తిరిగి ఇచ్చేస్తాం క్షమించండి అంటూ ఫిర్యాదు దారుడికి క్షమాపణ ప్రైవేటు ఎంప్లాయ్ పై నిందని తోసే ప్రయత్నం ఆక్స్ఫర్డ్ అధినేత జి. రాజేశ్వరరావు పాతపట్నం మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామచంద్రరావు పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం టెక్కలి డిఎల్పిఓ ఐ.వి. రమణ విచారణ చేశారు. డీపీఓ ఆదేశాల మేరకు తాను ఈ విచారణ చేపట్టినట్లు మీడియాకు తెలిపారు. తొలుత విచారణ గదిలోకి మీడియాను అనుమతించలేదు. విచారణలో విలేకరులు లేకుంటే పారదర్శకత ఉంటుందా అని విలేకరులు ప్రశ్నించడంతో అప్పుడు డి.ఎల్పి.ఓ విలేకరులను అనుమతించారు. డాక్టర్ జి. రాజేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ఏమిటి, ప్రచారంలో ఏం జరిగింది అంటూ విలేకరులు డీఎల్పీఓ ను ప్రశ్నించారు. జి.రాజేశ్వరరావుకు సంబంధించిన పాఠశాల యొక్క టాక్స్ విధించే విషయంలో 70 వేల రూపాయల ట్యాక్స్ కు బదులు లక్ష రూపాయలని పొరపాటుగా చెప్పడం జరిగిందని, ఆయన లక్ష రూపాయలు చెల్లించిన తర్వాత మేము సరి చూసుకున్నామని, దానిపైనే విచారణ జరిగిందని, ఆయన దగ్గర అదనంగా తీసుకుని 30 వేల రూపాయలు తిరిగి ఆయనకు ఇచ్చేయడం జరుగుతుందని డి.ఎల్ .పి.ఓ ఐ.వి రమణ తెలిపారు. అయితే 1992లో విధుల్లో చేరిన ఈవో రామచంద్రరావుకు ఎంత టాక్స్ విధించాలో అవగాహన లేదు అంటే నమ్మశక్యంగా లేదని విలేకరుల ప్రశ్నించడంతో ఈఓ రామచంద్రరావు పొరపాటు జరిగిందని తడబడ్డారు. మూడు దశాబ్దాలు అనుభవం అన్న ఈఓ పొరపాటు పడడం అంటే ఏమని అర్థం చేసుకోవాలో ఉన్నతాధికారులకే తెలియాలి. చివరగా పంచాయతీలో పనిచేస్తున్న ఒక ప్రైవేటు ఉద్యోగి బ్యాంకు ఖాతాకు లక్ష రూపాయలను జి. రాజేశ్వరరావు చేత జమ చేయించుకోవడం చూస్తుంటే అక్కడ ఏం జరిగి ఉంటుందో, బలి పశువుగా ఎవరిని మారుస్తున్నారు సామాన్యుడికి కూడా అర్థం అయిపోతుంటే, విచారణ అధికారికి అర్థం కాకపోవడం విడ్డూరం. కంటి తుడుపు చర్యగా మీడియా ముందుకు సదరు ప్రైవేటు ఉద్యోగిని తీసుకువచ్చి డీఎల్పీఓ నువ్వు చేసింది తప్పే కదయ్యా అంటూ ఆయనపై గద్దించడం ఎల్కేజీ పిల్లలకు పాఠం చెప్పే సీన్లా అనిపించింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన కూడా తప్పేనండి తిరిగి ఇచ్చేస్తాను అని అనడం కోసం మెరుపు. తర్వాత ఫిర్యాదుదారుడు డాక్టర్ జి.రాజేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ ట్యాక్స్ విషయంలో నాకు లక్ష రూపాయలు అడగడం వాస్తవమేనని నేను ఆ లక్ష రూపాయలను పంచాయతీకి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి ఎకౌంట్కి పంపించడం జరిగిందని, తరువాత నేను అసలు ట్యాక్స్ ఎంత ? ఏ ప్రాతిపదికన మీరు ట్యాక్స్ వసూలు చేశారు అని ప్రశ్నించానని, ఆ నేపథ్యంలోనే ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని తెలిపారు. తర్వాత మీ భవన కొలతల ప్రకారం మీకు విధించాల్సిన పన్ను 70 వేల రూపాయలు మాత్రమేనని, 30 వేల రూపాయలు పొరపాటు చెప్పడం జరిగిందని తనకు చెప్పారని తెలిపారు. అయితే ఇంతవరకు ఆయనకు ఎందుకు చెల్లించలేదని విలేకరుల ప్రశ్నించగా సదరు ప్రైవేటు ఉద్యోగి రేపు ఇచ్చేస్తానని సమాధానమిచ్చాడు. ఇదంతా ఒక ఎత్తు అయితే తెర వెనుక ఏం జరిగి ఉంటుందో ప్రజలకు చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికీ ఈవో రామచంద్రరావు పై పాతపట్నంలో లంచగొండి ఆరోపణలు అనేకం వినిపిస్తున్న నేపథ్యంలో ఇవాళ్టి విచారణ వల్ల అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వెంటనే ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేయండి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# మానవ వనరుల అభివృద్ధి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి వర్యులు నారా లోకేష్ కి ఘన స్వాగతం

**ఆదోని,జూలై 29:-** ఆదోని లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న మానవ వనరుల అభివృద్ధి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి వర్యులు నారా లోకేష్ గారికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జోన్-5 ఇన్చార్జి పి.శ్రీనివాస రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ బాషా, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్ఛార్జ్ సురేష్, ఆదోని జనసేన ఇన్ఛార్జ్ మల్లప్ప, పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మానవ వనరుల అభివృద్ధి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి వర్యులు గారికి ఘన స్వాగతం పలికారు.





# బదిలీ అయిన అధికారులను సన్మానించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్






**చింతూరు.జూలై 29 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఏ లో విధులు నిర్వహిస్తున్న ఏవో రాజ్ కుమార్. డి. ఇ. జి మురళి బదిలీ కావడంతో వారిరువురిని బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించి తమ సేవలను ప్రజలకు అందించడంలో నిర్విరామ కృషి చేశారని బదిలీ అయిన ప్రాంతంలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రజల అవసరాలను సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పై అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ ముందుకు ఎదగాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. డి మురళి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలం చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇంజనీరింగ్ సెక్షన్ లో తమకు ఎంతో సహాయ సహకారాలు అందించడం జరిగిందని కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చి ప్రోత్సహించటం జరిగిందని మన్య ప్రాంతంలో సేవలు చేయటం ఎక్కువ ఎంతగానో సంతృప్తినిచ్చిందని తెలిపారు. అనంతరం ఐటిడిఏ పిఓ సిబ్బంది గుచ్ఛాలా ను అందించి మెమొంటోలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర. ఎస్ఎంఓ. ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ తరుణ్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా మఠాధిపతి వెంకటాద్రి స్వాములవారి తులాభారం

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 29** మండలంలోని భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి దర్శనం కోసం గురు పౌర్ణమి సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు బారులు తీరి క్యూ లైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మఠం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అనంతరం సాయంత్రం మఠం ప్రాంగణంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారికి ఆయన శిష్యులు నాణేలు, ధనంతో తులాభారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో అధిక సంఖ్యలో శిష్యులు, భక్తులు పాల్గొని తులాభార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మఠాధిపతి ధర్మపత్ని ఉమాదేవి మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు, శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మఠాధిపతి పట్ల తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఉమెన్ సేఫ్టీ, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

- ఎస్సై తిమ్మారెడ్డి



**నందవరం, జూలై 29 (ప్రజా జ్యోతి):**ప్రజల భద్రతే లక్ష్యంగా నందవరం పోలీసులు గ్రామస్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి మహిళల భద్రత, సైబర్ నేరాలు, దొంగతనాల నివారణ, రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వేధింపులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే ఇళ్లకు తాళాలు వేసి వెళ్లడం, విలువైన వస్తువులను భద్రంగా ఉంచడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ నాయకులు శంకరమ్మ, గణేష్,చిన్న నరసింహులు,ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ వ్యాపారాలతో రైతులకు అదనపు ఆదాయం

- డా. బి. అపర్ణ



**బాపట్ల జులై 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ ఆధారిత వ్యాపారాలపై దృష్టి సారిస్తే ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని ఐసీఏఆర్ సబ్ ప్లాన్ కోఆర్డినేటర్ డా. బి. అపర్ణ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రేటూరు గ్రామంలో ఐసీఏఆర్ సబ్ ప్లాన్ సహకారంతో ఎస్సీ రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, శిక్షణతో పాటు రుణ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సేంద్రియ ఎరువుల తయారీ, ఆహార శుద్ధి, ఆర్గానిక్ కూరగాయల సరఫరా వంటి విలువ ఆధారిత వ్యవసాయ వ్యాపారాలు రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తాయని వివరించారు.క్షేత్ర నేచురల్ ఫార్మింగ్ కంపెనీ ఎండీ ఎల్. రమణరావు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల భూమి సారం కాపాడటంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా ఏర్పడి ఆధునిక సాగు పద్ధతులు, మార్కెటింగ్ సమాచారాన్ని వినియోగించుకుంటే ఆదాయం పెరుగుతుందని చెప్పారు.డా. పి. సుధా జాకబ్ తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, డా. కె.ఎస్.ఆర్. పాల్ వ్యవసాయ వ్యాపారాల వల్ల సాగు ఖర్చులు తగ్గి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ రైతులకు 18 రకాల విత్తన కిట్లు, టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశారు.

# 3 లీటర్ల నాటు సారతో ఒకరి అరెస్ట్



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.శ్రీకాకుళం పాతపట్నం** ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం వారి మెరుపు దాడులు, మూడు లీటర్ల నాటు సారాతో ఒకరి అరెస్ట్, ఆగస్టు 10 వ తారీఖు వరకు రిమాండ్ విధించిన జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టు, పాతపట్నం మండలం లోని సీది గ్రామంలో ఈ రోజు ఉదయం ప్రొహిబిషన్ ఃఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం వారు మెరుపు దాడులు, చేసి, మూడు లీటర్ల నాటు సారా తో హిరమండలం మండలం లోని రుగడ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, పాతపట్నం వారి ముందు హాజరు పర్చగా, ఆగస్టు నెల 10వ తారీఖు వరకు రిమాండ్ విధించినట్లు పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణా రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. వి. రమణ మూర్తి గారు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ జి. మల్లేశ్వర రావు మరియు కానిస్టేబుల్ జి. మాధురి పాల్గొన్నారు. నాటు సారా ఒక్క చుక్క ఉన్నా కూడా నెరమేనని, నాటు సారా తో పట్టుబడిన వారికి ఎనిమిది సంవత్సరములు జైలు శిక్ష, రెండు లక్షల రూపాయలు జారీమాన విధించబడతాయని కృష్ణా రావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. నాటు సారా ముద్దాయిలందరు బైండ్ఓవర్ చేయబడ్డారని, అప్పటికి నేరము చేస్తున్నట్లైన, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ముందు హజరు పరిచి అదనముగా రెండు లక్షల రూపాయలు జరిమానా విధించుతామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇట్లు
కోట కృష్ణ రావు,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్,
పాతపట్నం.




## రెండు భాగాలుగా అల్లు అర్జున్ 'రాకా'.. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నాడు?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.




# గంగ యాక్షన్

గంగ రంగంలోకి దిగి, ఏ రేంజ్‌లో విలన్ల భరతం పట్టాడో తెలుసుకోవాలంటే 'భోగి' సినిమా చూడాల్సిందే. గంగ ఎవరంటే హీరో శర్వానంద్. సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం క్లైమాక్స్‌ని ఇటీవల చిత్రీకరించారు. ఇందులో భాగంగా తెరకెక్కించిన భారీ యాక్షన్ షూట్‌లో శర్వానంద్, 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. 20 రోజులకు పైగా ఈ చిత్రీకరణ జరిగింది. ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించిన భారీ సెట్‌లో చిత్రీకరించారు. "ఈ షెడ్యూల్ కోసం మూడు నెలలు ప్రీ- ప్రొడక్షన్ పనులు నిర్వహించాం. ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రేక్షకుల ఒళ్లు జలదరించేలా చేస్తుంది. గంగ పాత్ర కోసం శర్వానంద్ ప్రతిరోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవాల్సి వచ్చేది. మేకప్ తొలగించడానికి గంట పట్టేది. ఈ పాత్ర కోసం శర్వా ట్రాన్స్‌ఫార్మ్ అయిన విధానం, ఆయన నటన, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. 1960 నేపథ్యంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో ఈ కథ సాగుతుంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, భారీ యాక్షన్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటుంది" అని చిత్రబృందం పేర్కొంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్, కెమెరా: కిషోర్ కుమార్ అరోకియా, సమర్పణ: లక్ష్మి రాధామోహన్.

# గారాల తనయ సంపూర్ణ

వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# పళ్లబురుసు పంచే వినోదం

తెలంగాణ గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'పళ్లబురుసు'. 'బలగం'ఫేమ్ సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రధారులు. ఉదయ్‌చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను హీరో నాగచైతన్య విడుదల చేశారు. వేపపుల్లతో పళ్లు తోముకుంటూ పొలాల వెంట నడుస్తూ పోతున్న పెద్దాయన సుధాకర్ రెడ్డిని చూసి గ్రామ యువకులు 'తాత.. ఇంకా పళ్లబురుసు తీయలే' అని అడగటం, మరో యువకుడు 'ఏం తాత.. మళ్ల యాప బురుసు పెట్టివవ్..' అంటూ ఆటపట్టించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. పల్లెటూరి మనుషులు, అక్కడి వాతావరణం, విచిత్రమైన పాత్రలతో ఆకట్టుకుంది. తెలంగాణ పల్లె నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,